ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 17-07-2026 పేజీలు : 16

## కొంపల్లిలో దారుణం..
### కర్రతో దాడి చేసి కూలీ కార్మికుడి హత్య!

- -శ్రీ కన్వెన్షన్ సమీప అండర్ కన్స్ట్రక్షన్ బ్రిడ్జి వద్ద మృతదేహం లభ్యం
- -తలకు, కాళ్లకు తీవ్ర రక్తగాయాలతో మృతి చెందిన నరసింహులు
- -శ్రీకాకుళం జిల్లాకు చెందిన వలస కూలీగా గుర్తింపు
- -మద్యం మత్తులో జరిగిన గొడవే హత్యకు కారణమా?
- -నిందితుడి కోసం గాలింపు.. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం

13 పేజీలో...

### జూలై 31లోగా రేషన్ కార్డుదారుల
## ఈ-కేవైసీ పూర్తి చేయండి



- -జిల్లాలో ఇంకా ఆరు లక్షల మందికి పైగా నమోదు పెండింగ్
- -గడువులోగా పూర్తి చేయకపోతే రేషన్ సేవల్లో ఇబ్బందులు
- -ప్రతి అర్హ లబ్ధిదారుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారుల విజ్ఞప్తి

12 పేజీలో...

### ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా
# తీవ్ర కలకలం

- – స్కూల్ పిల్లలను టార్గెట్ చేస్తున్న అనుమానాస్పద ముఠా...
- – కల్వకుర్తి తిలక్ నగర్ లో అనుమానాస్పద ఘటన...
- – తల్లిదండ్రులు, టీచర్లు, పోలీసులు సంయుక్తంగా అప్రమత్తం..



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 17 (విజన్ ఆంధ్ర) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో స్కూలు పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. స్కూల్ పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు ఆశ చూపించి కిడ్నాప్ చేసేందుకు కొందరు అనుమానాస్పద వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం అందడంతో నాలుగు జిల్లాల పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఉమ్మడి పాలమూరు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఇటీవల రెండు రోజుల క్రితం ఇలాంటి ఘటన జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. స్కూల్ వదిలిన తర్వాత ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారుల వద్దకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చాక్లెట్లు ఇస్తూ తినాలని బలవంతం పెట్టినట్టు చిన్నారుల తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారులు వారు ఇచ్చే చాక్లెట్లను తిరస్కరించారని తెలిపారు. అక్కడ ఉన్న స్థానికులు గమనించి అడ్డుకోవడంతో వారు పారిపోయారు.

14 పేజీలో...

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలి: ఎమ్మెల్యే.

9 పేజీలో...



## 20 లీటర్ల గుడుంబా స్వాధీనం
### - ఇద్దరు మహిళలు పట్టివేత

2 పేజీలో...

## ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో కార్యాంగ ఆనంద్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

### - జిల్లా ఎస్పీ జానకి శుభాకాంక్షలు తెలిపారు

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 17 (విజన్ ఆంధ్ర) విజన్ ఆంధ్ర ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో కార్యాంగ ఆనంద్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి జానకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, ఆనంద్ గౌడ్ జర్నలిజం రంగంలో చేస్తున్న సేవలు అభినందనీయమని, నిజాయితీగా, నిష్పక్షపాతంగా ప్రజలకు వార్తలను అందిస్తూ సమాజంలో చైతన్యం తీసుకువస్తున్నారని ప్రశంసించారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆనంద్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, అభిమానులు సైతం శుభాకాంక్షలు తెలిపారు..



# ఆషాఢ మాసం షురూ..

## గోల్కొండ నుంచి మొదలైన బోనాల జాతర

- - మంత్రుల పట్టు వస్త్రాల సమర్పణ..
- - ఉజ్జయిని, లాల్ దర్వాజలో భక్తి కోలాహలం..
- - ఆషాఢ చివరి ఆదివారం బంగారు బోనం ప్రత్యేకత..

14 పేజీలో...



# కరుణించు .. వరుణ దేవుడా...

**-కౌన్సిలర్ ఆర్. వాణిశ్రీ మధుయాదవ్ ఆధ్వర్యంలో**

**-కప్ప కావిడితో పూజలు**

కొడంగల్, జూలై 16(విజన్ ఆంధ్ర ):వర్షా కాలం ప్రారంభమైనా..సరైన వర్షాలు కురవక పోవడంతో వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవాలని గురువారం కొడంగల్ మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్.వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ స్వగృహంలో గాంధీనగర్ కాలనీ మహిళలు కప్ప కావిడితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోహిణి కార్తె నుంచి ఆరుద్ర కార్తె వరకు ఆశించిన వర్షాలు పడకపోవడంతో వరుణ దేవుడు కరుణించాలని కోరుకున్నారు. కట్టెకు కోండ్రు కప్ప వేపాకులపై ఉంచి పసుపు, కుంకుమ, వేసి ఇంటింటికి తిప్పుతూ, బిందెల నుండి బయలు నీళ్లు తెచ్చి పోశారు. వానమ్మా వానమ్మా ఒక్కసారి వచ్చిపోవా అంటూ వరుణ దేవుడిని ఆటపాటలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, మిఠాయి రాజేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్



గాదిగూడ, జులై 16(విజన్ ఆంధ్ర): గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ విజయవంతంగా పూర్త చేయాలని సర్పంచ్ సరస్వతి జగనాథ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కొలమా గ్రామపంచాయతీ పరిధిలోని బుధమహర్ గూడలో ఇంటింటి సర్వేలో భాగంగా సర్పంచ్లిష్టి తహసీల్దార్ వీలాష్ తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి తప్పులు లేకుండా ఓటర్ల నమోదు జరిగేలా చూడటంలో బిఎల్ఓ కీలక పాత్ర ఉందన్నారు.ఈ ప్రక్రియ సక్రమంగా పూర్తయ్యేలా చూసుకోవడం ద్వారా గ్రామాభివృద్ధికి గ్రామ సభల నిర్వహణలో అందరికీ ఓటు హక్కు లభిస్తుంది అన్నారు.సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.బిఎల్ఓ శివ తదితరులు ఉన్నారు.

## గ్రిడ్ వర్కర్ల ఆధార్ నమోదును పరిశీలించిన అదనపు కలెక్టర్

ఏన్కూరు, జూలై 16(విజన్ ఆంధ్ర): ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్మికుల ఆధార్ నమోదు ప్రక్రియను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పొదిశెట్టి శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రిడ్ వర్కర్ల ఆధార్ ను నమోదు చేశారు. ఈ మేరకు ఏన్కూరు మండలంలోని మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల వివరాల సేకరణను ఆమె పరిశీలించారు. కార్మికుల సేవా వివరాలు, విధులు, నియామక సంస్థలు, వేతనాల సమాచారాన్ని అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు సంక్షేమ చర్యలు, ప్రభుత్వ నిర్ణయాలకు ఈ వివరాలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణ, మిషన్ భగీరథ ఏఈ నాగకిషోర్ రెడ్డి, సూపర్వైజర్ తడికమళ్ళ శరత్, గ్రిడ్ కార్మికులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా మహాసభల కరపత్రాల విడుదల

బోథ్. జూలై 16. (విజన్ ఆంధ్ర) ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న 4వ జిల్లా మహాసభల ప్రచారంలో భాగంగా మహాసభల కరపత్రాన్ని గురువారం బోథ్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి. గోవర్ధన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, సామాజిక భద్రత, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాల దిశగా ఏఐటీయూసీ నిరంతరం పనిచేస్తోందన్నారు. దేశంలోని అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని



ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి భారీగా తరలిరావాలి

కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 16 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ పిలుపు మేరకు ఈనెల 17 న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని నూతన తెలంగాణ సచివాలయం ఎదుట గల అమర జ్యోతి భవనం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించనున్నట్లు మంథని నియోజకవర్గ ఉద్యమకారుల వేదిక, మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు జావేద్ ఖాన్ తెలిపారు. ఈ సమావేశానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నుండి అత్యధిక సంఖ్యలో హాజరై, తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, డిమాండ్ల సాధనకు ఐక్యంగా గొంతు వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు మంజూరు చేయాలి. ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించాలి. ప్రతి ఉద్యమకారుడికి నెలకు రూ.25,000 పెన్షన్ అందించాలి. ఉద్యమకారుల జీవన భృతికి రూ.10,000 కోట్ల ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి. ఉద్యమకారుల కుటుంబాలకు ఉద్యోగాలు,



విద్య, వైద్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి.- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ఈ నేపథ్యంలో కాటారం మండలంలోని తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు చేరుకుని సమావేశాన్ని విజయవంతం చేయాలని జావేద్ ఖాన్ కోరారు.

# కేంద్ర ప్రభుత్వం మొండివైఖరిని ఖండించండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

బోనకల్, జులై 16 (విజన్ ఆంధ్ర): గత 18 రోజుల నుండి ఢిల్లీ నడిబొడ్డున భారత పార్లమెంట్ కి కొద్ది దూరంలో ఉన్న జంతర్ మంతర్ వద్ద,, నీట్ పరీక్షా పత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ సామాజిక, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తో పాటు ఢిల్లీ యూనివర్సిటీలో చదువుతున్న 21 సంవత్సరంలో ఒక యువకుడు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా వేలాది మంది యువతను చైతన్యపరిచి, వారిని ఒకే వేదికపైకి తీసుకొచ్చింది,ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్యలకు ముందుకు రావడం లేదు. ఆరోగ్య పరిస్థితి విషమిస్తున్న నేపథ్యంలో వాంగ్‌చుక్ దీక్షను విరమించాలని కోరుతూ సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున విజ్ఞప్తులు చేస్తున్నారు,అయితే, కొందరు నన్ను మానవత్వంతో దీక్ష ఆపాలని కోరుతున్నారు ముందుగా మీరు నన్ను అడగొద్దు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించండి కనీసం చర్చకు ఎందుకు ముందుకు రావడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించండి అంటూ సోనం వాంగ్‌చుక్ మాట్లాడుతున్నాడు ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్య దేశంగా చెబుతున్న పాలకులు చర్చలకు ఎందుకు ముందుకు రావడం లేదు తన ప్రాణాలను పణంగా పెట్టి దేశ భవిష్యత్తు కోసం చేస్తున్న దీక్ష ఇది



తక్షణమే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్త రఫ్ చేయాలని కేంద్రం తన మొండివైఖరిని విడనాడి చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం మార్గం చూపాలని డిమాండ్ చేస్తున్నాం.

# 20 లీటర్ల గుడుంబా స్వాధీనం – ఇద్దరు మహిళలలు పట్టివేత

భూపాలపల్లి జిల్లా జులై 16 (విజన్ ఆంధ్ర ) జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అక్రమ మద్యం రవాణాపై నిర్వహిస్తున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా, నేడు ఉదయం భూపాలపల్లి సీసీఎస్ బృందం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్‌వ్యాలీ స్కూల్ వెనుక భాగంలో తనిఖీలు నిర్వహించింది.

ఈ సందర్భంగా అక్రమంగా సుమారు 20 లీటర్ల గుడుంబా తరలిస్తున్న ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి గుడుంబా స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వారు.

అజ్మీరా రాజిత (40), పెద్దకుంటపల్లి తండా, భూపాలపల్లి.

నంగావత్ పార్వతి (38), పెద్దకుంటపల్లి తండా, భూపాలపల్లి.

నిందితులను, స్వాధీనం చేసుకున్న గుడుంబాతో పాటు తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు



అప్పగించడం జరిగింది.జిల్లాలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు హెచ్చరించారు.

## జర్నలిస్ట్ యాదగిరి కుమార్తె మాన్విక. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

తలకొండపల్లి, జులై 16, (విజన్ ఆంధ్ర): తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కల్వకోలు యాదగిరి పెద్ద కుమార్తె. మాన్విక జన్మదిన వేడుకల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని. మాన్విక తో కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి. మాన్విక ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో. ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలాల్. జిల్లా జర్నల్ సెక్రటరీ గోరేటి నర్సింహ. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్. జర్నలిస్ట్ విష్ణువర్ధన్ యాదవ్. విజయ్ యాదవ్. జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్. వెంకట్రావు పేట సర్పంచ్ ఇమ్మడి మహేష్. బిజెపి సీనియర్ నాయకులు. సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. శానమోని పాండు. శేఖర్ రెడ్డి. నీలకంఠ పాండు. పద్మ అనిల్. హరికాంత్. మల్లేష్ గౌడ్. శేఖర్ చారి. తిరుమణి రాఘవేందర్ గౌడ్. బూత్ అధ్యక్షుడు రాము. అక్బర్. అయిలు ఆంజనేయులు గౌడ్. వెంకటాపురం బూత్ అధ్యక్షుడు శివ. తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా**



బెల్లంపల్లి జులై 16 విజన్ ఆంధ్ర : రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడిలైఫ్, సన్‌రైజ్ ఆస్పత్రుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యువతతో పాటు కుటుంబ సభ్యులు ఎవరూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తి, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తాయని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.
మారుమూల గ్రామాల్లో విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడటం సంతోషకరమని సీపీ పేర్కొన్నారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, శాంతియుత సమాజ నిర్మాణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, రేడియాలజీ, నేత్ర వైద్య నిపుణులు సేవలందించారు. బీపీ, రక్తంలో చక్కెర, ఈసీజీ, ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష, 2డీ ఎకో, అల్ట్రాసౌండ్, కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి గ్రామస్తులకు వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, మందమర్రి సీఐ పి. రమేష్, దేవాపూర్ ఎస్ఐ గంగారం, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంతారు చెరువు మరమ్మతు పనులకు ఏర్పాట్లు



కుల్కచర్ల, జూలై, 16(విజన్ ఆంధ్ర): అంతారం చెరువు మరమ్మతు పనులకు ఏర్పాట్లు చేయనున్నట్లు కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ భీరెంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ తెలిపారు. కుల్కచర్ల మండలం అంతారం గ్రామంలోని చెరువును పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అంతారం చెరువును పరిశీలించడం జరిగిందన్నారు. చెరువు మధ్యలో ఉన్న కట్టను తొలగించడం, పూడికతీత వంటి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చెరువులకు మహర్దశ ఏర్పడనున్నట్లు వివరించారు. మరమ్మతులు పనులు చేయించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. రైతులు ఎక్కువ రోజులు నీటిని ఉపయోగించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు పృథ్వి రాజ్ గౌడ్, వెంకటయ్య, తిరుపతయ్య, నాయకులు భీమయ్య, సాయన్న, శివానంద్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

బోథ్. జూలై 16. (విజన్ ఆంధ్ర) పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. సొనాల మండలంలోని సాకెర గ్రామానికి చెందిన రాథోడ్ సుజాత -- రంజిత్ దంపతులు నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసాన్ని అందించడం ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చామని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో సొంతిల్లు లేని కుటుంబం ఒక్కటి కూడా ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. బోథ్ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మ చైర్మన్



గొల్ల రాజు యాదవ్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు వినోద్, సర్పంచ్ లు పూజ సంగ్రామ్, శ్రీరామ్, బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ సింగ్, బోథ్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గుడాల అనిష్ కుమార్, డీసీసీ డైరెక్టర్లు పోశెట్టి, హరి సింగ్, మండల అధ్యక్షులు గాజుల పోతన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాఖాజీ, రామచందర్, భీమ్ రావ్ పాటిల్ సుదర్శన్, సోమన్న, రహీం, సంజీవ్, బుక రాములు, సద్దాం, కసిరీ పోతన్న,భూచన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయంలో 'కోట్లు'.. వసతుల్లో 'చాట్లు'

**షాద్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం ఇంకెప్పుడు?**

**- నిత్యం ట్రాఫిక్ నరకయాతనతో సామాన్యులకు అవస్థలు**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర జూలై 16: రాష్ట్ర ఖజానాకు కాసుల వర్షం కురిపించే కీలక శాఖల్లో స్టాంపులు సబ్ -రిజిస్ట్రేషన్ల శాఖ ఒకటి. అందులోనూ రియల్ ఎస్టేట్ రంగంలో దూసుకుపోతున్న షాద్‌నగర్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రభుత్వానికి ప్రతి ఏటా కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుతోంది. కానీ, ప్రభుత్వానికి ఇంతటి భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న ఈ కార్యాలయానికి మాత్రం ఇప్పటికీ 'సొంత గూడు' కరువైంది. ఏళ్లు గడుస్తున్నా అద్దె భవనంలోనే కాలం వెళ్లదీస్తుండటం, కనీస సౌకర్యాలు లేకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**రహదారులపైనే వాహనాలు.. నిత్యం నరకప్రాయం**

ప్లాట్లు, రిజిస్ట్రేషన్ల కోసం ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, దస్తావేజు లేఖరులు, రియల్టర్లు ఈ కార్యాలయానికి వస్తుంటారు. అయితే, ప్రస్తుతం ఉన్న అద్దె భవనంలో కనీస పార్కింగ్ సదుపాయం లేదు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. కార్యాలయానికి వచ్చేవారంతా తమ ద్విచక్ర వాహనాలు, కార్లను రోడ్డుపైనే పార్క్ చేయాల్సి వస్తోంది. దీంతో ప్రధాన రహదారి ఇరుకుగా మారి ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం ట్రాఫిక్ జాం అవుతోంది. అత్యవసర సేవలకూ ఆటంకం ఆటంకం కలుగుతుందని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు రక్షించాల్సిన అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు సైతం ఈ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుపోతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక వ్యాపారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో నలిగిపోతూ తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

**ఆదాయం ప్రభుత్వానికి.. కష్టాలు ప్రజలకా?**

కోట్ల రూపాయల రాబడి వస్తున్నప్పుడు, అందులో కొంత భాగమైన ఈ ప్రాంత మౌలిక వసతుల కోసం ఎందుకు కేటాయించకూడదు? అని షాద్‌నగర్ ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. విశాలమైన స్థలంలో ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ భవనాన్ని నిర్మించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. షాద్‌నగర్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి,



సొంత భవన నిర్మాణం చేపట్టాలి, కార్యాలయానికి వచ్చేవారి కోసం ప్రత్యేకంగా విశాలమైన పార్కింగ్ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలి, ప్రస్తుత ఇబ్బందులను అధిగమించడానికి ఆ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణను పెంచాలని ,రోడ్లపై అక్రమ పార్కింగ్‌ను కట్టడి చేస్తూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అభ్యర్థిస్తున్నారు. సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న షాద్‌నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి విముక్తి లభించాలంటే ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. కోట్ల ఆదాయాన్ని చూస్తున్న పాలకులు.. ప్రజల కష్టాలను కూడా చూడాలని స్థానికులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని షాద్‌నగర్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవన కల సాకారం చేయాలని, ట్రాఫిక్ కష్టాల నుండి శాశ్వత ఉపశమనం కలిగించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# సహకార సంఘాల రుణాలతో రైతులకు భరోసా...

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే.

పరిగి, జూలై 16(విజన్ ఆంధ్ర ): సహకార సంఘాల రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం పరిగి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) కార్యాలయంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో పరిగి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు సుమారు రూ.45 లక్షల 60 వేల విలువైన గోల్డ్ లోన్ మరియు ఎల్టి లోన్ రుణ చెక్కులను ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ డ్రోన్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని, డ్రోన్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన సమయంలో సులభంగా రుణాలు అందించడం ద్వారా వారి వ్యవసాయ కార్యకలాపాలకు ఆర్థికంగా బలాన్నిచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు



అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజాపుల్లారెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ, పిఎసిఎస్ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సాదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ

విజన్ ఆంధ్ర హత్నూర :మండల పరిధిలోని సాదుల నగర్ గ్రామంలో ఆరో వార్డులో 4 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పల్లెలో ప్రారంభించారు ఈ సందర్భంగా సాదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ ఉప సర్పంచ్ పల్లవి ప్రసాద్ మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి గారి చెరువుతో నర్సాపూర్ నియోజకవర్గం గ్రామాల అభివృద్ధికి వారు ఎంతో తోడ్పడుతున్నారని తెలిపారు రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ లక్ష్మి కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరో వార్డు సభ్యులు శేఖర్ శ్రీకాంత్ గౌడ్ మాజీ పంచాయతీ సభ్యులు చెక్కల సత్తయ్య యాదయ్య వీరేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జన్నారం, జులై 16 (విజన్ ఆంధ్ర) : కేజీబీవీ నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జన్నారం మండ ల విద్యాధికారి బాణోత్ రాజేందర్ గురువారం రో జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కిష్టాపూర్ గ్రామ సమీపాన ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ పోస్టును భర్తీ చేయుటకు మహిళ అభ్యర్థుల నుం డి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలి పారు. అభ్యర్థుల వయస్సు 2026 జూన్ 30వ తే దీ నాటికి 45 సంవత్సరాలలోపు వుండి 10వ తర గతి ఉత్తీర్ణులై వుండాలని తెలిపారు.దరఖాస్తు చేసే టప్పుడు 10వ తరగతి మార్కుల మెమో, 1వ తర గతి నుండి 7వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జతచేయాలని ఈ నెల 16వ తేదీ ఉ దయం 10 గంటల నుంచి 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు మండలకేంద్రంలోని మండ ల విద్యవనరుల కేంద్రంలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# బీఆర్ఎస్ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆరోపణలు...

**-సింగరేణి కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించె ప్రయత్నం చేస్తున్నాడు**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి**

భూపాలపల్లి జిల్లా జూలై 16 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా డా. చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సింగరేణి భరోసా యాత్రపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణి సంస్థను దాదాపు దివాలా తీసే పరిస్థితికి నెట్టారని ఆరోపించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించిన తాడిచెర్ల--1 బొగ్గు బ్లాక్‌ను తిరస్కరించేలా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందన్నారు. అనంతరం ఆ బ్లాక్‌ను జెన్‌కోకు కేటాయించిన తర్వాత ప్రైవేట్ సంస్థ ాలి=కు అప్పగించి, మార్కెట్ విలువ కంటే అధిక ధరకు బొగ్గు కొనుగోలు చేసేలా ఒప్పందాలు చేసుకుని సింగరేణికి భారీ నష్టం కలిగించారని విమర్శించారు. సింగరేణిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం దానికి కేటాయించిన గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించి సంస్థ ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. అధికారంలో నుంచి దిగే సమయానికి సింగరేణిపై దాదాపు రూ.30 వేల కోట్ల అప్పుల భారం మోపి ఆర్థికంగా బలహీనపరిచిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లే సింగరేణి ఇబ్బందుల్లో పడిందని, అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం సింగరేణిని ఆదుకునేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చొరవతో వేలం లేకుండానే తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌కు అవసరమైన అన్ని అనుమతులు లభించేలా అక్కడి బీజేపీ ప్రభుత్వంతో సమన్వయం చేసి పనులు ప్రారంభించేందుకు కిషన్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. ప్రజలు బీజేపీపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికే కేంద్ర ప్రభుత్వం సింగరేణి పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందన్నారు.

పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు, మెడికల్ బోర్డులు, డిపెండెంట్ ఉద్యోగాలు, ఖాళీల భర్తీ, సంస్థ అభివృద్ధి వంటి అంశాలను ఎందుకు పరిష్కరించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను విస్మరించి, ఇప్పుడు కార్మికులపై ప్రేమ చూపించడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు.

సింగరేణి భరోసా యాత్ర రాజకీయాల కోసం కాదని, కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన బాధ్యతాయుతమైన యాత్ర అని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం బీజేపీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ఆ బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి ఎందుకు ప్రారంభించలేదో గండ్ర వెంకటరమణారెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయాల వల్లే నేడు ఆ బొగ్గు బ్లాక్ సింగరేణి అభివృద్ధికి ఉపయోగపడుతోందన్నారు.

సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇప్పటికే డిమాండ్ చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేస్తే సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడే ముందు వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసిన ఆ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల పేరుతో రాజకీయాలు చేసే బదులు రైతులకు జరిగిన నష్టానికి బాధ్యత ఎవరు వహిస్తారో చెప్పాలని అన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నట్లు నటిస్తూ అసలు లక్ష్యం మాత్రం బీజేపీపై దాడి చేయడమేనని చూస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ అవగాహన ఉందనే అనుమానం ప్రజల్లో మరింత బలపడుతోందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యాలను నిలదీయకుండా బీజేపీపై విమర్శలు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా అండగా నిలుస్తున్నారని విమర్శించారు.సింగరేణి కార్మికుల సమస్యలపై బీజేపీ ఎప్పటికీ రాజీ పడదని, మెడికల్ బోర్డులు, డిపెండెంట్ ఉద్యోగాలు, కార్మికుల సంక్షేమం, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి నిరంతరం పోరాడుతుందని తెలిపారు

బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారమే బీఎంఎస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. మెడికల్ బోర్డులు, డిపెండెంట్ ఉద్యోగాలు, ఖాళీల భర్తీ, కార్మికుల సంక్షేమం వంటి అంశాలపై బీఎంఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తోందన్నారు. సింగరేణి భరోసా యాత్రకు కార్మికుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, కార్మికుల హక్కుల సాధన కోసం బీఎంఎస్ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి, సెంట్రల్ కార్యదర్శి సట్టూరి శ్రీనివాస్, బ్రాంచి కార్యదర్శి రాసకట్ల నర్సింగరావు , బ్రాంచ్ కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్, బ్రాంచి నాయకులు పొట్టి శ్రీరాములు, పిట్ కార్యదర్శి పునీత్ రావు , రిటైర్డ్ ఎంప్లాయ్ రాజన్న, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, అర్బన్ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, నాయకులు రామ్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, కొమరన్న, బీఎంఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి గాజులగూడలో రూ.30 కోట్ల ఆస్తి ఇచ్చినా తల్లికి బుక్కెడు బువ్వ పెట్టని కొడుకు ఆమె దాచుకున్న రూ.2.70 కోట్లు స్వాహా తిరిగిచ్చేయాలని అడిగితే ఇంట్లోంచి గెంటివేత 6 నెలలుగా కొడుకుపై న్యాయపోరాటం ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టరు కు ఆమె ఫిర్యాదు

## 82 ఏళ్ల వృద్ధురాలి కుమారుడిపై కేసు నమోదు



శంకర్‌పల్లి; జూలై 16 (విజన్ ఆంధ్ర): కోట్ల ఆస్తిని ఇద్దరు కొడుకులకు పంచి ఇచ్చిన ఆ వృద్ధురాలు ఇప్పుడు ఓ ముద్ద అన్నం కోసం అలమటిస్తోంది! ఓ కొడుకైతే తన బాగోగులను ఏమాత్రం పట్టించుకోకపోగా.. తాను దాచుకున్న 2.70 కోట్ల డబ్బునూ లాగేసుకున్నాడు. ఆపై ఇంట్లోంచే గెంటేయడంతో దిక్కుతోచని స్థితిలో ఆమె ఆరు నెలలుగా న్యాయపోరాటం చేస్తోంది. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం గాజులగూడ గ్రామానికి చెందిన కోమటిరెడ్డి సుశీలమ్మ అనే 82 ఏళ్ల వృద్ధురాలి వ్యధ ఇది! చిన్న కుమారుడికి తాను రూ. 30 కోట్ల విలువ చేసే భూమిని ఇస్తే.. తాను దాచుకున్న డబ్బును ఇవ్వకుండా, తనను ఇంట్లోంచి పంపించి వేశాడని ఆ వృద్ధురాలు వాపోయింది.

## ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు అందించాలి



కుల్కచర్ల, జూలై, 16(విజన్ ఆంధ్ర): ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు నమోదు చేసి బీఎల్ఓలకు అందించాలని కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎస్సై రమేష్ కుమార్ సూచించారు. కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. బీఎల్ఓలకు సూచనలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ...డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఓటర్లు జాప్యం చేయకుండా ఎన్యుమరేషన్ ఫారంలో తమ వివరాలన్నింటినీ సక్రమంగా నమోదు చేసి బీఎల్ఓలకు అందించాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే బీఎల్ఓల సహకారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రభూపాల్ రావు పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ భాస్కర్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 40 గజాల లోతైన బావిలో చిక్కుకున్న జింకకు ప్రాణదానం

**- గ్రామస్తుడి సమాచారంతో రంగంలోకి దిగిన అటవీ శాఖ..**

**- తాడుతో మంచం దించి సురక్షితంగా బయటకు తీసిన అధికారులు**



మర్పల్లి,(వికారాబాద్):మండలంలోని బుచన్‌పల్లి గ్రామ సమీపంలోని సుమారు 40 గజాల లోతైన పాడుబడ్డ బావిలో రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు ఓ జింక పడిపోయింది. ఉదయం గ్రామానికి చెందిన రత్నం బావిలో జింక పడిన విషయాన్ని ఫారెస్ట్ అధికారి కిషన్‌కు సమాచారం అందించారు.వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారి కిషన్ పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అనంతరం తాండూర్ ఎఫ్ఆర్ఓ శ్రీదేవి సరస్వతి, ఎఫ్‌డీవో వెంకటేశం, అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.తాడుతో మంచాన్ని కట్టి బావిలోకి దించి అత్యంత జాగ్రత్తగా జింకను బయటికి తీశారు. అనంతరం జింకను పరిశీలించగా స్వల్ప గాయాలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. దానిని పట్టుకుని తరలించే ప్రయత్నంలో మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో, సమీప అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.సమయానికి స్పందించి అరుదైన వన్యప్రాణిని కాపాడిన అటవీ శాఖ అధికారుల చర్యలను స్థానిక గ్రామస్తులు అభినందించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో

# ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా పోరాటం ఆగదు

**- బూర్గంపాడు బీఆర్ఎస్ -సీతారామ ప్రాజెక్టుపై ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్**




బూర్గంపాడు మండల ప్రతినిధి జులై 16(విజన్ ఆంధ్ర ) : బూర్గంపాడు: సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రాజెక్టు పరిశీలనకు ఉప ముఖ్యమంత్రి సహా ముగ్గురు మంత్రులు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో రైతుల తరఫున ప్రశ్నించాలని పార్టీ పిలుపునిచ్చిన వేళ, ముందస్తుగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

రైతుల సమస్యలను ప్రస్తావించినందుకే నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించినప్పటికీ సీతారామ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో భద్రాద్రి జిల్లా రైతులు సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా రైతులకు సాగునీరు అందించడం సంతోషకరమైన విషయమేనని, అయితే అదే సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులను నిర్లక్ష్యం చేయడం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లా వ్యాప్తంగా చివరి ఎకరం వరకు చేరేలా చర్యలు తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల తరఫున అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, భద్రాద్రి జిల్లా రైతుల హక్కుల కోసం ప్రజాక్షేత్రంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ పెద్దలు జిల్లా రైతుల ఆవేదనను అర్థం చేసుకుని సీతారామ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేసి ప్రతి ఆయకట్టుకు సాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి గుల్ మొహమ్మద్ శ్రీనివాస్ రావు చారి సురేష్ మోహన్ లచ్చిరెడ్డి ఈశ్వర్ రావు నాగేశ్వరరావు శీను తదితరులు పాల్గొన్నారు

# టీవీ ప్రకటనల్లో సెలబ్రిటీలు - తీపి పదార్థాల మోజు... ప్రజల ఆరోగ్యానికి ముప్పు



**ప్రజల ఆరోగ్యానికి ముప్పు,డా. సామల నిహారిక దీణా, దంత వైద్యురాలు.**

భూపాలపల్లి జిల్లా జులై 16 (విజన్ ఆంధ్ర ) ఈరోజుల్లో టెలివిజన్, సోషల్ మీడియా, యూట్యూబ్‌లలో ప్రముఖ సినీ నటులు, క్రీడాకారులు ప్రచారం చేసే చాక్లెట్లు, కూల్‌డ్రింక్స్, క్యాండీలు, బిస్కెట్లు, చక్కెర అధికంగా ఉండే పానీయాలు పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ ఆకర్షిస్తున్నాయి. అయితే ఈ ఆహారాల అధిక వినియోగం వలన కేవలం పళ్లకే కాదు, మొత్తం శరీర ఆరోగ్యానికీ ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.దంత సమస్యలు ఎలా మొదలవుతాయి?

అధిక చక్కెర తీసుకున్నప్పుడు నోటిలోని బ్యాక్టీరియా ఆ చక్కెరను ఆమ్లాలుగా మారుస్తాయి. ఈ ఆమ్లాలు పళ్ల పైపొరను క్రమంగా దెబ్బతీసి మొదట చిన్న కావిటీలను (పళ్ల పుచ్చు) కలిగిస్తాయి. చికిత్స చేయించుకోకపోతే అవి పంటి నరానికి చేరి తీవ్రమైన నొప్పి, ఇన్ఫెక్షన్, చీము, చివరికి పన్ను కోల్పోయే పరిస్థితికి దారితీస్తాయి.

నోటి ఆరోగ్యం -- శరీర ఆరోగ్యానికి అద్దం

చిగుళ్ల వ్యాధులు, నోటిలో దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు శరీరంలో వాపు (ఇన్‌ఫ్లమేషన్) పెరగడానికి కారణమవుతాయి. నోటి ఆరోగ్యం సరిగా లేకపోతే మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మరింత కష్టమవుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదంతో



కూడా సంబంధం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు

- పళ్ల పుచ్చు (డెంటల్ కావిటీస్ ) - చిగుళ్ల వ్యాధులు - మధుమేహం (దయాబెటీస్ ) - ఊబకాయం (ఒబేసిటీ ) - అధిక రక్తపోటు (హైపరటెన్షన్ ) - ఫ్యాటీ లివర్ - గుండె జబ్బులు మరియు గుండెపోటు ప్రమాదం - కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం పెరగడంలో కూడా అధిక చక్కెర, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు పరోక్షంగా పాత్ర పోషించవచ్చు.

సెలబ్రిటీల ప్రకటనలను చూసి నిర్ణయం తీసుకోకండి.ప్రముఖులు ఒక ఉత్పత్తిని ప్రచారం చేస్తున్నారనే కారణంతో అది ఆరోగ్యానికి మంచిదని భావించకూడదు. ఆహార పదార్థాల్లో చక్కెర పరిమాణాన్ని చదవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం ప్రతి కుటుంబం బాధ్యత.మనందరం పాటించాల్సినవి

- రోజుకు రెండు సార్లు ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్‌తో బ్రష్ చేయండి.
- తీపి పదార్థాలు, చక్కెర పానీయాలను తగ్గించండి.
- భోజనం తర్వాత నోరు శుభ్రంగా కడుక్కోవాలి.
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించండి.
- పిల్లల్లో చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించండి.

"ఆరోగ్యవంతమైన చిరునవ్వు మంచి ఆరోగ్యానికి తొలి మెట్టు. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంటే శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే."

పొగాకు, పాన్ మసాలా, గుట్కా -- నోటి క్యాన్సర్‌కు ప్రధాన శత్రువులు

పొగాకు, గుట్కా, పాన్ మసాలా, ఖైనీ వంటి ఉత్పత్తులు నోటి ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. వీటి వినియోగం వల్ల:

నోటి పుండ్లు నోరు పూర్తిగా తెరవలేని పరిస్థితి (ఓరల్ సబమ్మ?కొస్ ఫిబ్రసిస్ ) తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు (ప్రీకాన్సరస్ లేషన్స్ )

నోటి క్యాన్సర్ (ఓరల్ కాన్సర్ ) వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. సెలబ్రిటీ ప్రకటనలను కాదు... శాస్త్రీయ నిజాలను నమ్మండి. జంక్ ఫుడ్‌ను తగ్గించండి, పొగాకు మరియు గుట్కాకు పూర్తిగా దూరంగా ఉండండి. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి నోటి పరిశుభ్రత మరియు క్రమం తప్పని దంత పరీక్షలతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపండి.

# ఉప ముఖ్యమంత్రితో సహా ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పాలి

## అక్రమ అరెస్టుల ను ఖండించిన బి ఆర్ ఎస్ నాయకులు.



బూర్గంపాడు మండలం (ప్రతినిధి జులై 16ట విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : సీతారామ ప్రాజెక్ట్ నీళ్ల విషయంలో భద్రాద్రి జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బి ఆర్ ఎస్ పార్టీ ఆరోపించింది.

ఉప ముఖ్యమంత్రితో సహా ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టును సందర్శిస్తున్న నేపథ్యంలో. జిల్లా రైతాంగం పక్షాన నిలబడి ప్రశ్నించాలని బి ఆర్ ఎస్ పార్టీ పిలుపునిచ్చింది ఈ నేపథ్యంలో వెళుతున్న మమ్ములను మణుగూరు క్రాస్ రోడ్ దగ్గర ముందస్తుగా బూర్గంపాడు మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను బూర్గంపాడు పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

రైతుల సమస్యలపై ప్రశ్నించినందుకు నిర్బంధ చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండడం వల్ల జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వడం ఆనందదాయకమే కానీ, భద్రాద్రి జిల్లా రైతులు ఆగమైపోవాలా అని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా విడుదలయ్యే గోదావరి జలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా చివరి ఎకరం వరకు నీళ్లు అందించే వరకు మా పోరాటం ఆగదు అందుకే యావత్ భద్రాద్రి జిల్లా రైతుల సమస్యలపై ప్రశ్నిస్తామని, సమాధానాలు రాబడతామని స్పష్టం చేశారు.

బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం. ప్రజాక్షేత్రంలో ప్రజల తరపున పోరాటాలు ఉధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు కాబడిన వారు సారపాక మేజర్ గ్రామపంచాయతీ పదో వార్డు మెంబర్ పాటి అశోక్, బి ఆర్ ఎస్ నాయకులు భూక్య కృష్ణ, సతీష్, కురుసం వెంకన్న ఉన్నారు...

# సంగారెడ్డిలో ఈనెల 18న మెగా జాబ్ మేళా

**- నిరుద్యోగ యువకులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ఉపాధి అధికారి బి. రవికిరణ్ రెడ్డి**

అందోల్ జూలై 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు సంగారెడ్డి బైపాస్ రోడ్ లో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి.రవికిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలు స్వతంత్ర మైక్రో ఫిన్ లిమిటెడ్ మరియు క్వెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు నేరుగా ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఖాళీల వివరాలు:

పోస్ట్: ఫీల్డ్ ఆఫీసర్

అర్హత:పదవ తరగతి మరియు అంతకంటే పై విద్యార్హత

వయస్సు:18--35 సంవత్సరాలు

జీతం: రూ.15,000 నుంచి రూ.20,000 వరకు

ఖాళీలు: 20

పోస్ట్: బ్రాడ్‌బ్యాండ్ సంబంధిత ఉద్యోగాలు (అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం)

అర్హత:ఇంటర్మీడియట్

వయస్సు: 18--35 సంవత్సరాలు

జీతం: నెలకు రూ.23,000

ఖాళీలు: 100

అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటా తదితర పత్రాలతో జాబ్ మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.మరిన్ని వివరాలకు 08455-271010 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

## ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ సావుల ఆదిత్య

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 16 : సిద్దిపేట జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే ప్రభుత్వ కుట్రకు నిరసనగా గురువారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి రక్తంతో అభిషేకం చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయండి అని డిమాండ్ చేశారు. అనంతరం ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 12,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈబీసీ విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలని, తద్వారా వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజిక ఉన్నతంగా నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపన్నుతున్నదని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సీఎం చిత్రపటానికి రక్తాభిషేకం చేసే ప్రయత్నం చేస్తూ నిరసన తెలిపారు.రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ రాజేష్ నగర ఉపాధ్యక్షుడు సంతోష్, అంజి, నగర సంయుక్త కార్యదర్శి రంజిత్ విద్యార్థులు పాల్గొన్నారు

# జూలై 18న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: జడ్జి శాంతి సోని

బెల్లంపల్లి జులై 16 విజన్ ఆంధ్ర : జూలై 18న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి శాంతి సోని పిలుపునిచ్చారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ, ‘

రాజీ మార్గమే రాజమార్గం’ అనే భావనతో లోక్ అదాలత్‌ల ద్వారా వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనివల్ల సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు న్యాయం చేకూరుతుందని వివరించారు.

కోర్టుకు వచ్చిన కక్షిదారులు, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించగల కేసులు, వాటి ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని రాజీ ద్వారా వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు. సదస్సులో సీనియర్ న్యాయవాది గోపి కిషన్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కనుకుంట్ల రాజేష్, మహిళా వైస్ ప్రెసిడెంట్ నల్లుల సంగీత, న్యాయవాదులు ఠాకూర్, చిప్ప మనోహార్, చేను రవికుమార్, వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# వాజ్పాయ్ నగర్‌కు ఊరట..

- కలుషిత నీటి సమస్య పరిష్కారానికి వాటర్ వర్క్స్ అధికారుల ప్రత్యేక చర్యలు
- ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన జనరల్ మేనేజర్ మాధవి
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీజీఎం ప్రసాద్ బాబు
- ప్రత్యేక కెమెరా సర్వేతో పైప్‌లైన్ లోపాల గుర్తింపు
- సమస్య పరిష్కారం అయ్యే అంతవరకు రోజూ కు రెండు తాగునీటి ట్యాంకర్లు పంపిస్తామని హామీ
- అధికారుల చొరవపై బస్తీవాసుల హర్షం

కుత్బుల్లాపూర్, జులై 16 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్పాయ్ నగర్ బస్తీలో తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందన్న ఫిర్యాదుపై వాటర్ వర్క్స్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం




సాంకేతిక పరిశీలన చేపట్టడంతో పాటు, అప్పటి వరకు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. బస్తీలో కొంతకాలంగా కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలుషిత నీటిని వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా రోజువారీ కూలీ పనులు చేసుకునే కుటుంబాలు వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రసాద్ బాబును సంఘటన స్థలానికి పంపించారు. ఈ నేపథ్యంలో వెంటనే వాజ్పాయ్ నగర్‌కు చేరుకున్న డీజీఎం ప్రసాద్ బాబు స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత కాంట్రాక్టర్ శంకర్కు ప్రత్యేక కెమెరా సర్వే నిర్వహించి పైప్‌లైన్‌లో డ్రైనేజీ నీరు కలుస్తున్న ప్రాంతాన్ని గుర్తించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలు కలుషిత నీటిని వినియోగించవద్దని సూచించారు. ప్రత్యామ్నాయంగా ప్రతిరోజూ రెండు తాగునీటి ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం వరకు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదుపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించడం, తాత్కాలికంగా తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంపై వాజ్పాయ్ నగర్ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన జనరల్ మేనేజర్ మాధవి, డీజీఎం ప్రసాద్ బాబు, వాటర్ వర్క్స్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



## హెడ్ కానిస్టేబుల్ నాగేల్లి సుజాతను అభినందించిన సీఐ

పరకాల విజన్ ఆంధ్  జులై 16 : తెలంగాణ స్పోర్ట్స్ లో నాలుగు పథకాలు సుజాత కైవసం  తెలంగాణ ఐదవ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో నాలుగు పథకాలు సాధించిన పరకాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేల్లి సుజాతను పరకాల పోలీస్ సిఐ వి క్రాంతి కుమార్ అభినందించారు. తెలంగాణ ఐదవ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మల్కాజిగిరి హైదరాబాద్ లో 7 -7 -2026 నుండి 9 -7 -2026 జరిగిన పోటీలలో పరకాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేల్లి సుజాత పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సుజాత నాలుగు పథకాలు పవర్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్, వెయిట్ లిఫ్టింగ్ లో సిల్వర్ మెడల్, బాక్సింగ్ లో బ్రాంజ్ మెడల్, యుషు గేమ్ లో సిల్వర్ మెడల్ సాధించారు.  పరకాల పోలీస్ స్టేషన్లో సీఐ వి క్రాంతి కుమార్ హెడ్ కానిస్టేబుల్ సుజాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పరకాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ టి సర్వన్, కానిస్టేబుల్ రాజయ్య, మహిళా కానిస్టేబుల్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిల తో విద్యుత్ ఉద్యోగులు కార్మికుల నిరసనలు

భూపాలపల్లి జిల్లా జూలై 16 (విజన్ ఆంధ్ర ) ఘనపురం మండలం చెల్పూర్ కేటీపీపి ప్రధాన గేటు ముందు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన. వైటీపీఎస్ లో  బొగ్గు,బూడిద విభాగాల నిర్వహణను255 కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు ప్రైవేటీకరణకు అప్పగించే టెండర్ ప్రక్రియను చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ కేటీపీపీలో టీజీపిఈ జెఏసి పిలుపు మేరకు బుధవారం 21వ రోజు భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాన గేటు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ సంస్థల్లో కీలకమైన ఆపరేషన్ విభాగాలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతినడమే కాకుండా, పనిభారం అసమానంగా పెరగడం, అనుభవజ్ఞులైన సిబ్బందిని పక్కన పెట్టడం, భద్రతా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బొగ్గు, బూడిద ప్రైవేటీకరణ టెండర్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏన్యూమరేషన్ పారాలను పరిశీలించిన కేశంపేట తహసిల్దార్ రాజేందర్ రెడ్డి

విజన్ ఆంధ్ర కేశంపేట17 మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కేశంపేట  మండల తహసిల్దార్ రాజేందర్ రెడ్డి పరిశీలించారు. బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తాసిల్దార్ రాజేందర్రెడ్డి తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న ప్రజలందరూ అన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా సవరణ చేసి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు వెంటనే అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ డిప్యూటీ సర్పంచ్ దండే రామచంద్రయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల పెంటయ్య ముదిరాజ్ వార్డు సభ్యులు జింకల యాదయ్య నాయకులు ఎలుగనమని శ్రీహరి బి ఎల్ ఓ విజయలక్ష్మి గంటల జంగయ్య కుమ్మరి శ్రీనివాసులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండాయి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు**

మంగపేట/ఏటూరునాగారం: జులై 16 (విజన్ ఆంధ్ర) : ఏటూరునాగారం కొండాయి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు ఆందోళన వ్యక్తం చేశారు.

కొండాయి ఆశ్రమ పాఠశాలలో సుమారు 40--50 మంది విద్యార్థులు చదువుకుంటున్నప్పటికీ,

ప్రస్తుతం ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులకు బోధన నిర్వహించడం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్య అందడం లేదని, విద్యార్థులు విద్యాభవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు.

అదేవిధంగా పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్, తరగతి గదుల నిర్వహణ, ప్రహరీ గోడ వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా తగినంతగా లేవని తెలిపారు. ఈ సమస్యల వల్ల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొండాయి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని, అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (లిఎస్ఎఫ్ఐలి) ఏటూరునాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయంలో డీడీ జనార్దన్ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా అధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయుల కొరతను తీర్చడంతో పాటు పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తేజ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

– వైరా ఏడీఏ కరుణశ్రీ



ఏన్కూరు, జూలై 16(విజన్ ఆంధ్ర): ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ సూచించారు. గురువారం మండల పరిధిలోని గార్లఒడ్డు, నూకలంపాడు రాయమాధారం గ్రామాల్లోని రైతులకు ఎల్ నినో ప్రభావం వలన వరికి బదులుగా వేసుకునే ప్రత్యామ్నాయ పంటలు, పంట కుంటలు, నీటి కుంటల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితులకు ఎల్ నినో ఎఫెక్ట్ కారణంగా తగిన వర్షపాతం లేనందున వరి వేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, కంది, జొన్నలు, సజ్జలు, ఆముదం వంటి పంటలను వేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పంట కుంటలు తీసుకునే రైతులు ఐదు ఎకరాల లోపు భూమి ఉండి జాబ్ కార్డు ఉన్న ప్రతి రైతు ఈ పంట కుంటలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. ఫార్మ్ పాండ్ తీసుకునే రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ బుక్ జిరాక్స్, జాబ్ కార్డు జిరాక్స్, ఒక అప్లికేషన్ ఫారం నింపి వ్యవసాయ కార్యాలయం నందు ఇవ్వాలని చెప్పారు. ఈ పంట కుంటలు వల్ల కూరగాయ పంటలు, చేప పిల్లల పెంచుకోవడానికి, అజోస్పేరిల్లం, అజాల్లా వంటి జీవన ఎరువులు తయారు చేసుకోవడానికి, భూగర్భ జలాలు పెరగడానికి పంట కుంటల ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు భూక్య నర్సి, ఇంజం శేషగిరిరావు, మండల వ్యవసాయ అధికారి అవుకు నరసింహారావు, నీటిపారుదుల శాఖ డిఈ, ఉద్యానవన విస్తరణ అధికారి సత్యేంద్ర, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, అసిఫ్, వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, భూక్యా లహరి, రైతులు గుగులోత్ భీమా, కోసూరి నరసింహారావు, దారావత్ జయరాం, శంకర్, హనుమంత్ రావు పాల్గొన్నారు.

# యాదవులపై అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- అఖిల భారత యాదవ సంఘం నాయకులు**



కాటారం డివిజన్ ప్రతినిధి జూలై 16 (విజన్ ఆంధ్ర) :  యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పై జరిగిన అనుచిత వ్యాఖ్యలను కాటారం మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ సంఘం కాటారం మండల అధ్యక్షులు గడ్డం చంద్రయ్య యాదవ్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు యాదవ సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఆయన బేషరతుగా ఈశ్వరమ్మ యాదవ్‌కు, యాదవ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. యాదవుల మనోభావాలను కించపరిచే వ్యాఖ్యలను అఖిల భారత యాదవ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన గౌరవం, సమాన హక్కులను కల్పించిందని తెలిపారు. కులం, మతం, వర్గం ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే లేదా అవమానించే వ్యాఖ్యలు సామాజిక సామరస్యానికి హానికరమని అన్నారు. ఈ ఘటనపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిష్పాక్షిక విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో అన్ని వర్గాల ప్రజలు శాంతి, సామరస్యాలను కాపాడుతూ చట్టాన్ని గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కొమురయ్య యాదవ్, మండల అధ్యక్షులు గడ్డం చంద్రయ్య యాదవ్, నాయకులు మొగిలి రాజకుమార్ యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లిశ్రీ చైతన్య టెక్నో కర్క్యులం లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని నిర్వహణ

జగిత్యాల ఆర్ సి జులై 16 (విజన్ ఆంధ్ర ): జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాల బ్రాంచ్ 2 లో లైఫ్ స్కిల్స్ ప్రోగ్రాం నిర్వహణలో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో పాఠ్యాంశాల గురించే కాకుండా సమాజంలో వారు ఏ విధంగా జీవించాలో అందుకు కావలసిన నైపుణ్యత కూడా నేర్పిస్తామని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నంత స్థానంలో ఉండే విధంగా కృషి చేస్తామని ఐస్ బ్రేకింగ్, మెమొరీ టెక్నిక్స్, హైజాన్ మరియు క్లీనినెస్, రెస్పెక్ట్ టీచర్స్ అండ్ పేరెంట్స్ ఎమోషన్స్, మొదలగు భాగాలుగా విభజించి విద్యార్థులకు ఆవాగాహన కల్పిస్తూ అన్ని రకాలుగా వారికి దశలవారీగా నేర్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సారిక అన్నారు .. ఈ కార్యక్రమంలో ఏ. జి. ఎం..రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సారిక, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ జీవన్ సందీప్ అకాడమిక్ కోఆర్డినేటర్ మమత, నాగరాజు, ఐపీఎల్ ఇన్చార్జి కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ రేవతి తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి తాడిచర్ల 'డేంజర్ జోన్' ఇండ్ల సర్వే

## 5 బృందాలతో నేటి నుంచే ప్రక్రియ ప్రారంభం

మల్హర్, జూలై 16 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్హర్రావు మండలం తాడిచర్ల గ్రామ పరిధిలోని ఓసిపి బ్లాక్ 01 కు 500 మీటర్ల డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్ల సమగ్ర సర్వే నేటి నుండి శుక్రవారం జూలై 17 నుండి ప్రారంభం కానుందని మల్హర్ తహసీల్దార్ కె రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలిపారు. డేంజర్ జోన్ ప్రజలు ఇంటి పన్ను రశీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఎన్నికల గుర్తింపు కార్డు, కరెంట్ మీటర్ రశీదు, భూమికి సంబంధించిన పట్టాదార్ పాస్ బుక్ లేదా రిజిస్టర్డ్ డాక్యుమెంట్ సంబంధించిన ధృవ పత్రాలు ఉంచుకోవాలని తెలిపారు.

## చింతకుంటపల్లి గ్రామంలో జూట్ బ్యాగ్స్ తయారీపై మహిళలతో అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్

విజన్ ఆంధ్ర కేశంపేట 17 మండల పరిధిలోని చింతకుంట పల్లి గ్రామంలో మహిళలు స్వయం శక్తితో ఎదగాలని వృత్తి నైపుణ్యం పెంపొందించాలని గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్సెట్టి డైరెక్టర్ సురేందర్ బృందం గురువారం గ్రామానికి విచ్చేసి మహిళలతో వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయ మేరకు 15 రోజులపాటు జూట్ బ్యాగ్స్ తయారీపై గ్రామంలోని శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణలో భాగంగా భోజన వసతి మరియు సర్టిఫికెట్ ఉచిత మెటీరియల్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమైన రమేష్ యాదవ్ ఆర్ శెట్టి యూనియన్ బ్యాంకు డైరెక్టర్ సురేందర్ మరియు తహసిల్దార్ రాజేందర్ రెడ్డి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ దేగ శంకర్ యాదవ్ సెక్రటరీ మురళి వార్డు సభ్యులు మనీషా లు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి రైతు బజార్‌లో ప్లాస్టిక్‌కు చెక్.. క్లాత్ బ్యాగ్‌కే ఓటు



**వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం**
- ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం, ఆరోగ్యంపై దుష్ప్రభావాలపై అవగాహన
- రైతులు, వినియోగదారులకు ఉచితంగా గుడ్డ సంచుల పంపిణీ
- ప్లాస్టిక్‌కు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులు వినియోగించాలని సూచన
- పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత: లయన్ అన్నెం కోటిరెడ్డి
- రైతు బజార్లను ప్లాస్టిక్ రహిత కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పిలుపు
- అధికారులు, రైతులు, వినియోగదారుల భాగస్వామ్యంతో విజయవంతమైన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, జూలై 15 (విజన్ ఆంధ్ర), :పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యమే కీలకమనే సందేశంతో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం కూకట్‌పల్లి రైతు బజార్‌లో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్‌లో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్లు, రైతులు, వ్యాపారులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు సహకరించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా అధికారులు ప్లాస్టిక్ సంచుల వల్ల భూమి, నీరు, జీవావరణం కలుషితమవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని వివరించారు. ఒక్కసారి ఉపయోగించి పారేసే ప్లాస్టిక్‌కు బదులుగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు, వినియోగదారులకు ఉచితంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేసి, ప్లాస్టిక్ రహిత జీవనశైలిని అలవర్చుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ జిల్లా సెక్రటరీ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, "రైతు బజార్లకు వచ్చే ప్రతి వినియోగదారుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలి. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి క్లాత్ బ్యాగులను తప్పనిసరిగా ఉపయోగించాలి. పరిశుభ్రమైన పర్యావరణం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం మనందరి చేతుల్లోనే ఉంది" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, సునీల్, పరమేష్, అంజయ్య, స్వప్నతో పాటు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సిబ్బంది, రైతులు, వినియోగదారులు పాల్గొని ప్లాస్టిక్ రహిత రైతు బజార్ లక్ష్యాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# కుత్బుల్లాపూర్‌లో ప్రత్యేక ఓటరు నమోదు సహాయ కేంద్రాల ప్రారంభం




- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమాలకు శ్రీకారం
- కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి డివిజన్లలో ఓటర్లకు ప్రత్యేక సేవలు
- ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం
- ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని పిలుపు
- ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు, కార్యకర్తలకు సూచన
- ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతానికి సమష్టిగా పనిచేయాలని విజ్ఞప్తి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం

కుత్బుల్లాపూర్, జులై 15 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ మరియు బహదూర్‌పల్లి డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు సహాయ కేంద్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్లకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఈ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని హన్మంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో ఈ సహాయ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్డార్ తిప్ప కు కృష్ణా జలాలు మళ్లించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ హెచ్చరిక

కొల్లాపూర్ జూలై 16 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ని జిల్డార్ తిప్ప చెరువుకు కృష్ణాజలాలు మళ్లించి చెరువు కింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించకపోతే ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ హెచ్చరించారు. గురువారం సిపిఐ జిల్లా బృందం జిల్డార్ చెరువును సందర్శించి అక్కడ నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1972లో రంగదాసు చెరువుతో నిర్మించిన జిల్లా నేటికీ రైతులకు పూర్తిస్థాయి నీరు అందించే దుస్థితిలో ఉండడానికి కారణం ఈ ప్రాంతాన్ని పరిపాలించిన పాలకులేనని ఆయన మండిపడ్డారు మొలచింతపల్లి ముక్కిడిగుండం గేమ్ నాయక్ తండ చంద్రబండ తండా రైతులకు ఏకైక జీవను ఉపాధి అయిన ఈ చెరువు పనులు ఎందుకు ఇంత నిర్లక్ష్యాన్ని గురిచేతున్నాయని ఆయన ప్రశ్నించారు. పక్కనే కృష్ణా నది ఏరులై పారుతుంది అనేక ప్రాజెక్టుల రిజర్వాయర్లలో నీళ్లు ఉన్నాయి . అయినా ఈ చెరువుకు కృష్ణా జలాలు మళ్లించడంలో ప్రభుత్వాలు, ప్రభుత్వ ప్రజాప్రతినిధులు క్షమించరాని నిర్లక్ష్యం చేయడం మూలంగానే నేటికీ దాదాపుగా నాలుగువేల ఎకరాల ఆయకట్టు పొలాలకు నీళ్లు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిగో ఇక్కడి నుంచి అని ఒకరు కాదు, అదిగో అక్కడ నుంచేని మరొకరు ఇలా కాలయాపన చేయడమే తప్ప ఎక్కడ చిత్తశుద్ధి కనపరచడం లేదని జల్దార్ తిప్ప చెరువుకు కృష్ణా జలాలు మళ్లించే విషయం పాలకులకు కేవలం ఎన్నికల్లో గుర్తొచ్చే అంశాలుగా మారిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే కృష్ణా జలాలు మళ్లించడానికి కావాల్సిన ప్రణాళిక రూపొందించి యుద్ధప్రాతిపథకంగా నిధులు కేటాయించి పనులు ప్రారంభించక పోతే ఈ నాలుగు గ్రామాల రైతులు ఇతర కల్సొచ్చే శక్తులు సంఘాలు అందర్నీ కలుపుకొని ప్రజా ఉద్యమాన్ని తీవ్రతం చేస్తావని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు జిల్లా సమితి సభ్యులు గుర్రపు కురుమయ్య సిపిఐ మండల నాయకులు ఎండి యూసుఫ్ జంగం శివుడు జి వెంకటస్వామి జె శంకర్ అమరగిరి స్వామి ఎండి పాషా పెరుగు వెంకటస్వామి శ్రీనివాసులు చంద్రు రామకృష్ణ రాఘవేంద్ర పేరు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో భక్తి పారవశ్యంతో శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం

-వేలాది మంది భక్తుల మధ్య వైభవంగా సాగిన రథోత్సవం
-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా కార్యదర్శి భరత్ సింహ రెడ్డి
-భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగిన నాయకులు, ప్రజాప్రతినిధులు
-భక్తి, సమానత్వానికి ప్రతీకగా జగన్నాథ రథయాత్ర
-పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో విజయవంతమైన నిర్వహణ
-ప్రతి కుటుంబంపై స్వామివారి దివ్య అనుగ్రహం ఉండాలని ఆకాంక్ష

జీడిమెట్ల, జులై 16 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ (పద్మా నగర్ డివిజన్) పరిధిలోని వివేకానంద నగర్, సాయి నగర్, ప్రసూన నగర్, మాణిక్య నగర్, సుదర్శన్ రెడ్డి నగర్, కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగి రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర భక్తి, ఐక్యత, సమానత్వానికి ప్రతీకగా నిలిచే మహోన్నత ఆధ్యాత్మిక ఉత్సవమని పేర్కొన్నారు.




సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర సహకారం పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ప్రతి కుటుంబంపై శ్రీ జగన్నాథ స్వామివారి దివ్య కటాక్షం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖశాంతులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు. భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ రథయాత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగింది.

# ఏఈడీపీ కోర్సులతో భవిష్యత్తుకు బాటలు

## బెల్లంపల్లి ప్రభుత్వ కళాశాల ప్రత్యేక అవకాశం



బెల్లంపల్లి, జూలై 16 విజన్ ఆంధ్ర :ఉద్యోగ లక్ష్యంగా ఉన్న విద్యార్థులకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తోంది. అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏఈడీపీ) కోర్సుల ద్వారా డిగ్రీతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను అందించడంతో పాటు చివరి ఏడాది స్టైఫండ్‌తో కూడిన శిక్షణను కల్పించనున్నారు. ఈ కోర్సుల్లో మొదటి రెండేళ్లు కళాశాలలో బోధన కొనసాగుతుండగా, చివరి ఏడాది సంబంధిత సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ ఉంటుంది. బీఏ ఆనర్స్, బీకాం బీఎఫ్ఎస్ఐ, బీకాం ఈ–కామర్స్, బీఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్, బీఎస్సీ హార్టికల్చర్ అండ్ ల్యాండ్‌స్కేపింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.

అలాగే కళాశాలలో బీకాం టాక్సేషన్ కోర్సు ద్వారా టాక్స్ కన్సల్టెంట్‌గా ఉపాధి అవకాశాలు మెరుగ్గా లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగమే లక్ష్యంగా ఉన్న విద్యార్థులు ఏఈడీపీ కోర్సుల్లో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కళాశాలలో బీఏ, బీకాం, బీకాం సీఏ, బీకాం టాక్సేషన్, బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ బీజెడ్‌సీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959269975 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలి: ఎమ్మెల్యే.

పరిగి, జూలై 16(విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలని టి. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని పలు గ్రామాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు 1కోటి 17లక్షల 13వేల 572రూపాయల విలువైన కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అనేక కొత్త పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మండలంలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, వారికి తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గత ఏడాది పరిగి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఈ ఏడాది మరో 2,500 ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు మెరుగైన గృహ వసతి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. అలాగే కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతోందని, ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్నబియ్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రతి రైతుకు రైతు భరోసా కింద రూ.6,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా విశేష ప్రయోజనం చేకూరుతోందని, ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పించిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, స్థానిక సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాంత కుమార్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ గ్యామ నాయక్, ఎంఈవో వెంకట్, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యోగతో మానసిక ఒత్తిడి దూరమవుతుంది

బోథ్. జూలై 16. (విజన్ ఆంధ్ర) : యోగతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని ప్రముఖ యోగ శిక్షకురాలు మునిగేలా యోగిత అన్నారు. గురువారం బోథ్ మండలములోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కౌఠ (బి)లో ఆరోగ్య పాఠశాల 3.0 కార్యక్రమంలో భాగంగా యోగ శిక్షకురాలు మునిగెల యోగిత యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించి, వారితో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీరోజు ఉదయం యోగా చేస్తే మానసిక ఒత్తిడిని జయించవచ్చని, చదువుకునే సమయంలో ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. యోగతో మొబైల్ వాడటం కూడా తగ్గుతుందని ఆమె అన్నారు. పాఠశాల అసెంబ్లీ సమయములో ముఖ్యంగా జ్ఞాన ముద్ర, ప్రాణ ముద్ర, శూన్య ముద్ర ,సూర్య ముద్ర,మానసికంగా దృఢంగా ఉండే విధంగా ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, పీడీ యశోధర,ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్ రెడ్డి,ప్రకాష్ ,సుదర్శన్ గౌడ్ విదార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గోడలకే పరిమితమైన మెనూ..!

**- మెనూ ప్రకారం భోజనం అందించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి**

**- బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఎంసీపీఐయూ వినతి**

బెల్లంపల్లి, జూలై 16 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ,

బెల్లంపల్లి నియోజకవర్గానికి ప్రధాన వైద్య కేంద్రంగా ఉన్న ఈ 100 పడకల ఆసుపత్రికి ఏడు మండలాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది రోగులు చికిత్స కోసం వస్తుంటారని తెలిపారు. ఇలాంటి కీలకమైన ఆసుపత్రిలో రోగులకు ప్రభుత్వం నిర్దేశించిన ఆహార మెనూను అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు.

ఉదయం పూట రోగులకు అందించాల్సిన ఇడ్లీ, పొంగల్, ఉప్మా, బ్రెడ్ ముక్కలు, కాచిన పాలు వంటి అల్పాహారాన్ని అందించడం లేదని ఆరోపించారు. అలాగే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం ఇవ్వాల్సిన కోడిగుడ్డు, అరటిపండు, పెరుగు వంటి పోషకాహార పదార్థాలను కూడా రోగులకు అందించడం లేదని పేర్కొన్నారు.

ఆసుపత్రి గోడలపై మెనూ ప్రదర్శన ఉన్నప్పటికీ, అది అమలులో లేకపోవడంతో “గోడలకే పరిమితమైన మెనూ”గా మారిందని విమర్శించారు.

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన రోగులకు పోషకాహారం అత్యంత అవసరమని, అలాంటి పరిస్థితుల్లో మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ఆసుపత్రి అధికారులు స్పందించి అన్ని మండలాల నుంచి వచ్చే రోగులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు, అరటిపండు, పెరుగు తదితర ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విధులను సక్రమంగా నిర్వహించని ప్రస్తుత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, రోగులకు నాణ్యమైన భోజనం అందించే కొత్త కాంట్రాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.




ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికి వినతిపత్రాన్ని సమర్పించి, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంసీపీఐయూ నాయకులు కోరారు.



# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

కొడంగల్, జూలై 16( విజన్ ఆంధ్ర ): కోడంగల్ మండల పరిధిలోని హుస్సేన్ పుర్ గ్రామానికి చెందిన గొల్ల అంజిలప్పకు లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజిలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిల్ రెడ్డి అందించారు.హుస్సేన్ పూర్ గ్రామానికి చెందిన గొల్ల అంజిలప్ప అనారోగ్యం తో ఓ ప్రయివేటు ఆసుపత్రి లో చికిత్స చేయించుకొన్నాడు. ఆసుపత్రి బిల్లులతో సీఎం సహాయ నిధి కి దరఖాస్తూ చేసుకోగ , మంజూరైనా చెక్కులను గురువారం గ్రామ సర్పంచ్ దొడ్ల అంజిలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజిల్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# నలబైఏళ్ల వృక్షానికి తిరిగి ప్రాణం పోశారు

## - సీ.హెచ్.పీలో నాటిన రావి వృక్షం



మందమర్రి, జూలై 16 (విజన్ ఆంధ్ర) : నలభై ఏళ్ల పాటు పెరిగిన రావి వృక్షానికి తిరిగి ప్రాణం పోశారు రామకృష్ణాపూర్ సీ. హెచ్.పీ ఉద్యోగులు. ఇటీవల సీ. హెచ్.పీ ఆవరణలో నేలకొరిగిన (రావి) భారీ వృక్షాన్ని వేరే చోట నాటి బతికించేందుకు ప్రయత్నాలు చేశారు. వేర్లతో కలసి ఉన్న చెట్టు మొదటి భాగాన్ని పెద్ద గుంతను తవ్వి అందులో ప్రతిష్టించి నీళ్ళు పోశారు. చెట్టు మొదటను తిరిగి నాటేందుకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ పూర్తిక సహకరించినట్లు ఎస్ఈ చంద్రమౌళి,ఫారెస్ట్ అధికారి నవీన్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ తెలిపారు.

# టిప్పర్ ట్రక్కుల అధిక వేగాన్ని నియంత్రించాలి

## - ఎస్ఎఫ్ఐ నాయకుడు బేగరి అరుణ్

చేవెళ్ల, జూలై 16 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల కేంద్రంలో టిప్పర్ ట్రక్కులు అధిక వేగంతో సంచరిస్తుండటంతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ అన్నారు. ఈ సమస్యపై గురువారం చేవెళ్ల సీఐ, ట్రాఫిక్ పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై టిప్పర్ ట్రక్కులు నిర్ణీత వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి ప్రమాదాలను నివారించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, నాయకులు కార్తీక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప, గణపురం చెరువులను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



## -తాగునీటికి,వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా చూడాలి

భూపాలపల్లి జిల్లా జులై 16(విజన్ ఆంధ్ర ) గణపురం మండలంలోని గణపచెరువును మరియు రామప్ప చెరువును సందర్శించి అక్కడ నీటిమట్టాన్ని నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రామప్ప నుండి గణపురం చెరువుకు వెళ్లే గ్రామం కెనాల్ మరియు రామప్ప నుండి పాకాల వెళ్లే పంప్ హౌస్ లను పరిశీలించారు.గణపురం మండలంలోని కాకతీయులకాలం నాటి పురాతనమైనది ఈ గణపురం చెరువు.ఈ గణపురం చెరువులో నీళ్ళు ఉంటే గణపురం మండలమే కాకుండా భూపాలపల్లి,చిట్యాల, టేకుమట్ల మోరంచ వాగు ద్వారా ఆయా మండలాల ఆయకట్టులో రైతులు రెండు పంటలు పండిస్తారు.ఈ రోజు ఈ చెరువులో నీటిని చూస్తే 15 అడుగుల మేర నీరు ఉంది. వర్షాభావ పరిస్థితులు చూస్తుంటే నిరాశజనకంగా ఉన్నాయి.ఇలాంటి పరిస్థితి రాకూడదు అని కేసిఆర్ గారు, ఈ చెరువును నింపాలి అనే ఉదేశ్యంతోటి దేవాదుల పథకం ద్వారా రామప్ప నుండి గణపురం చెరువుకు గ్రావిటి కెనాల్ నిర్మించడం కొరకు నిధులు మంజూరు చేసి,టెండర్ పిలవడం జరిగింది. తరువాత జరిగిన పరిణామాలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడంతో నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కెనాల్ నిర్మాణ పనులు ఆగిపోయాయి.అదే విదంగా నేడు గణపురం మండలంతో పాటు భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గోరికొత్తపల్లి మండల ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచి నీటిని కూడా ఇక్కడి నుండే అందిస్తున్నాం.కానీ నేడు ఈ చెరువు యొక్క నీటిమట్టం తక్కువగా ఉండడంతో తాగునీటికీ ఇబ్బంది కలుగుతుంది.రెండు రోజుల క్రితమే దేవాదుల నుండి రామప్పకు నీటిని పంపిస్తున్నారు కాబట్టి రామప్ప ఫుల్ లెవెల్ వాటర్ మైంటైన్ చేస్తూ అక్కడి నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా ఘనపురం చెరువుకు నీటిని పంపు చేసి చెరువు యొక్క ఫుల్ లెవెల్ మైంటైన్ చేస్తూ తాగునీటికి మరియు సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను మరియు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వృత్తి కళాకారుల్ని ఆదుకోండి - జిల్లా అధ్యక్షులు

విజన్ ఆంధ్ర బాల్కొండ (నిజామాబాదు) జులై 16:– తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వృత్తి కళాకారుల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంక్షేమ సొసైటీ రాష్ట్ర సాధన సమరయోధుల గుర్తింపు పత్రాల సంఘం ఉ తెలంగాణ రాష్ట్ర శ్రీ సోమ క్షత్రియ “ నఖాష్ “ సంఘర్షణ సమితి అధ్యక్షులు బి. ఆర్. నర్సంగ్ రావు, సోమవారం హైదరాబాద్ లోని అమరవీరుల భవనంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యమ కారుల గుర్తింపు
కే.కే కమిటీ (కేశవరావు కమిటీ) ముందు వివరిస్తు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగ రాష్ట్ర వ్యాప్తంగా “ శ్రీ సోమ క్షత్రియ (నఖా ష్ )మా కుల వృత్తి పనిముట్లతో రోడ్లమీద పనులు చేస్తూ ఉద్యమంలో పద్మశాలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి కులాలకు చెందిన వారు కూడా వారి కుల వృత్తి పనీ ముట్లతో పాటు ఉద్యోగాలు వస్తాయానే నమ్మకంతో, పాఠశాలల విద్య మరియు వ్యాయామ విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగులు రోడ్ల మీద కబడ్డీ, ఖో.. ఖో.. వాలీబాల్ ఆడీ ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేస్తూ
తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వృత్తి కళాకారుల
కులాల వారందరికీ గుర్తింపు కార్డులతో పాటు, డబల్ బెడ్ రూములు నెల పెన్షన్ 250 గజాల ప్లాట్స్ ఇవ్వాలని కమిటీ కి విజ్ఞప్తి చేసారు.ఇదిలా ఉండగా ఉద్యోగాలు వస్తాయానే నమ్మకంతో, పాఠశాలల విద్య మరియు వ్యాయామ విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగులకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డీ.ఎస్.సి ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయలేదని మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్న నిరుద్యోగులను టీచర్ మరియు వ్యాయమ ఉపాధ్యాయుల్ని నియమిస్తూ నెలకు రూ 5000 రూపాయలు ఇచ్చి ఐదు సంవత్సరాలు ఉద్యోగం



చేయాలని విభజన చేస్తూ డీ. ఎస్. సి నిర్వహించాలని నర్సింగ్ రావు కమిటీ చేశారు.సోమవారం రోజు జరిగిన సమావేశంలో నిజామాబాద్ కామారెడ్డి నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల ఉద్యమకారులు సుమారు 150 వరకు పాల్గొన్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీ లో కమిటీ చైర్మన్ కే. కేశవరావు, సభ్యులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్,మోతె శోభన్ రెడ్డి సమావేశ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.సోమవారం జరిగిన కమిటీ సమాలోచన కమిటీ లో నిజామాబాదు నుండి నిజామాబాదు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గోపాల్ శర్మ, కార్యదర్శి గైని గంగారాం, డెమో క్రటిక్ రాష్ట ఉపాధ్యక్షులు పీ. శాంతన్,బాల్కొండ జె. ఏ. సి చైర్మన్ షైక్ రహీమొద్దీన్, బి. ఆర్. నర్సింగ్ రావు, డా, దాసరి పవన్ కుమార్,సత్వావె సంతోష్ కుమార్ తో పాటు ఉద్యమ నాయకులు అందరూ పాల్గొన్నారు

# చౌటకూర్ జీపీఓపై దాడి ఘటన

## -జిల్లా కలెక్టర్‌ను కలిసిన జీపీటీఏ జిల్లా కమిటీ

చౌటకూర్ జూలై 16 (విజన్ ఆంధ్ర ):– చౌటకూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అధికారి (జీపీఓ)పై జరిగిన దాడి ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జీపీటీఏ (గ్రామపంచాయతీ అధికారుల సంఘం) సంగారెడ్డి జిల్లా కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. గ్రామపంచాయతీ అధికారులకు భద్రత కల్పించడంతో పాటు విధుల నిర్వహణకు అనుకూల వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జీపీటీఏ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షురాలు బి. మల్లేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శులు టి. నాగరాజు,



కె. శివరామకృష్ణ, ఎం. చంద్రశేఖర్, అధ్యక్షుడు శ్రీనివాస్, నారాయణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్ లో 10 రోజులుగా

# తాగునీటి కష్టాలు

## 200కుపైగా ఇళ్లకు సరఫరా నిలిచింది

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) జులై 17: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఎల్లమ్మబండ 124వ డివిజన్‌లోని ఆల్విన్ కాలనీతో పాటు పలు కాలనీల్లో గత పది రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి మరమ్మతులు చేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.సుమారు 200కుపైగా ఇళ్లు, 800 మందికి పైగా ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సమస్యపై పలుమార్లు హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినా, "చూస్తాం" అనే సమాధానంతోనే సరిపెడుతున్నారని వాపోయారు. నీటి కొరత కారణంగా చిన్నారు. ఉద్యోగులు ప్రతిరోజూ రూ. 1,000 నుంచి రూ. 1,800 వరకు ఖర్చు చేసి ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్న తమకు కనీస తాగునీటి సౌకర్యం కూడా కల్పించలేకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సాధారణ తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టాలి -మధు



అనంతపురం జులై 16, ( విజన్ ఆంధ్ర ): అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వివిధ రకాల పనులకు గుత్తేదారులుగా వ్యవహరిస్తున్న సేవాసుప్రీం,రాపిడ్ ఏజెన్సీలు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా పనిచేస్తూ విద్యార్థులకు ఇబ్బందికరంగా పని చేస్తున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోని శాశ్వతంగా బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్ గురువారం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సంయుక్త కార్యదర్శి రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అంబేద్కర్ గురుకులంలో ఏజెన్సీ ల పనితీరు ఏమాత్రం బాగాలేదని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని అన్నారు.

## చౌటకూర్ మండలంలో పల్లె ప్రకృతి వనాల్లో మోనోకార్పస్ చెట్లపై ఆందోళన

చౌటకూర్ జులై 16 (విజన్ ఆంధ్ర ):- మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పల్లె ప్రకృతి వనాల్లో మోనోకార్పస్ చెట్లు అధికంగా పెంచుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్ల కారణంగా ఇతర మొక్కల పెరుగుదల దెబ్బతింటోందని, పర్యావరణ సమతుల్యతపై ప్రభావం పడుతోందని వారు పేర్కొంటున్నారు. అయితే, మోనోకార్పస్ చెట్లు నైట్రోజన్ వాయువును పెంచి ఆక్సిజన్‌ను తగ్గిస్తాయి అనే వాదనకు ప్రస్తుతం శాస్త్రీయ ఆధారాలు స్పష్టంగా లేవు. అందువల్ల అలాంటి అంశాలను అధికారిక నివేదికలు లేదా నిపుణుల అభిప్రాయాల ఆధారంగానే నిర్ధారించాల్సి ఉంటుంది. స్థానికులు మాత్రం పల్లె ప్రకృతి వనాల్లో స్థానిక జాతుల మొక్కలను ఎక్కువగా నాటాలని, పర్యావరణానికి అనుకూలం కాని చెట్లపై అటవీ శాఖ, గ్రామపంచాయతీ అధికారులు సమగ్ర పరిశీలన చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే సంబంధిత అధికారులు శాస్త్రీయంగా అధ్యయనం చేసి, అవసరమైతే తగిన నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌కు కొత్త ఊపు

-మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాలతో నియామకం

-బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రం అందజేసిన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

-కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పాల్గొనడం



కుత్బుల్లాపూర్, జులై 16 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి, డీసీసీ ఉపాధ్యక్ష పదవికి సంబంధించిన నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ తగిన గుర్తింపునిస్తోందని పేర్కొన్నారు. ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ డీసీసీ ఉపాధ్యక్షుడిగా పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన డీసీసీ ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటముని శెట్టి, మునిరత్నం సేవలను ప్రజలు మరిచిపోరు

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి : మొదటి తుడా చైర్మన్ వెంకటముని శెట్టి, వీరి కుమారుడు మాజీ మునిసిపల్ చైర్మన్ మునిరత్నం సేవలను ప్రజలు ఎన్నటికి మరిచిపోరని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. తిరుపతి ప్రకాశం రోడ్డులో బస్ షెల్టర్ పునర్నిర్మాణం ప్రారంభ సందర్భంగా మునిరత్నం కుమారుడు పురంధర్ మాట్లాడుతూ తమ తాత మొదటి తుడా చైర్మన్ వి. వెంకటమునిశెట్టి జ్ఞాపకార్థంగా, ఆయన కుమారుడు, మా తండ్రి వి. మునిరత్నం, మాజీ మున్సిపల్ చైర్మన్, 1998లో ప్రకాశం రోడ్డులో ఈ బస్ షెల్టర్‌ను నిర్మించారని, అప్పటి నుంచి కాలానుగుణంగా దానిని సంరక్షిస్తూ వస్తున్నామన్నారు.

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సూచనల మేరకు, సుమారు రూ. 5 లక్షల వ్యయంతో సునీత, పురంధర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ బస్ షెల్టర్‌ను అత్యాధునికంగా పూర్తిగా పునర్నిర్మించి, తిరుపతి ప్రజలకు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు అంకితం చేయడం మా కుటుంబానికి ఎంతో గర్వకారణమన్నారు. ఆరు తరాలుగా తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవ చేసే అవకాశం లభించడం మా కుటుంబం అదృష్టంగా భావిస్తోందన్నారు. ఈ బస్ షెల్టర్ పునర్నిర్మాణం ద్వారా తిరుపతి నగరానికి మరో చిన్న సేవ చేయగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, తిరుపతి మాజీ ఎమ్మెల్యేలు మోహన్, సుగుణమ్మ, మాజీ తుడా చైర్మన్ ఎన్.వి. ప్రసాద్, తిరుపతి తెలుగుదేశం పార్టీ జేబీ శ్రీనివాస్, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, మాజీ టిటిడి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిన్నంగారి రమణ, పులిగోరు మురళి, మబ్బు దేవనారాయణ రెడ్డి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మెన్ మహేష్ యాదవ్, ఊకా విజయ్ కుమార్, అలాగే మిగిలిన పెద్దలకు, ఈ కార్యక్రమాన్ని మొదటి నుంచి విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన మాజీ కార్పొరేటర్ నరసింహాచారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని పురంధర్ తెలిపారు. అదేవిధంగా సునీత, పురంధర్ ట్రస్ట్ ద్వారా తమ సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెలుతామన్నారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, జూలై 16 :( విజన్ ఆంధ్ర ) నందిపేట మండల కేంద్రంలోని కస్తుర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. పాఠశాల ఆవరణను, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. బియ్యం బస్తాలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకూడదని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. చిన్నచిన్న లోపాలను గమనించిన కలెక్టర్, వాటిని సరి చేసుకోవాలని సూచించారు. బాలికలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. అనంతరం 7వ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో భేటీ అయ్యారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పలు ప్రశ్నలు వేసి, విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు తప్ప ఇతరులు ఎవరు వచ్చినా వారితో వెళ్లకూడదని జాగ్రత్తలు సూచించారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను విద్యార్థినులకు అందించారు. ఇష్టపడి చదువుకోవాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కాగా, పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయం పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శాంతికుమారి తదితరులు ఉన్నారు.

## జూలై 31లోగా రేషన్ కార్డుదారుల ఈ-కేవైసీ పూర్తి చేయండి

కుత్బుల్లాపూర్, జూలై 16 (విజన్ ఆంధ్ర); ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంపొందించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకే అందేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను జూలై 31లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 22 లక్షల 52 వేల 492 మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు 16 లక్షల 49 వేల 21 మంది మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేశారు. ఇంకా 6 లక్షల 3 వేల 471 మంది నమోదు చేయించుకోవాల్సి ఉందని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నమోదు పూర్తి చేయని లబ్ధిదారులు తమకు కేటాయించిన చౌకధరల దుకాణాన్ని సందర్శించి ఆధార్ ధ్రువీకరణ ద్వారా ఈ-కేవైసీ నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియకు ఎలాంటి రుసుము ఉండదని స్పష్టం చేశారు. జూలై 31, 2026 చివరి గడువుగా నిర్ణయించినందున, గడువు ముగిసేలోగా నమోదు పూర్తి చేయని వారికి భవిష్యత్తులో రేషన్ సరుకుల పంపిణీలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో దుకాణానికి వెళ్లలేని లబ్ధిదారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే సంబంధిత చౌకధరల దుకాణ నిర్వాహకులను లేదా పౌర సరఫరాల శాఖ అధికారులను సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలోని ప్రతి రేషన్ కార్డుదారుడు గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ రేషన్ సేవలు నిరంతరంగా పొందాలని కోరారు.

# వెంచర్ ఏర్పాటుకై తాటి చెట్ల నరికివేత..

**- 79 చెట్లు మాయం.. గీత కార్మికుల కుటుంబాల జీవనోపాధికి ముప్పు**

**- గౌడ సంఘానికి సమాచారం ఇవ్వలేదని ఆరోపణ**



ఇబ్రహీంపట్నం, జూలై 16 (విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ గ్రామ పరిధిలోని ఓ ప్రైవేట్ వెంచర్‌లో తాటి చెట్లను భారీ ఎత్తున నరికివేయడంపై గౌడ సంఘాలు, గీత కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరతరాలుగా కల్లు గీస్తూ జీవనం సాగిస్తున్న తమ కుటుంబాల ఉపాధిని వెంచర్ నిర్వాహకులు దెబ్బతీస్తున్నారని వారు ఆరోపించారు.
స్థానికుల వివరాల ప్రకారం, వెంచర్ ప్రాంతంలో గతంలో దాదాపు 120 తాటి చెట్లు ఉండేవి. ప్రస్తుతం వాటిలో అధిక 79 చెట్లను నరికివేసినట్లు గీత కార్మికులు చెబుతున్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన తాటి చెట్లను అభివృద్ధి పేరుతో సులభంగా నేలకూల్చడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఈ ఏడాది జనవరి నెల నుంచి వెంచర్‌లోకి గీత కార్మికులను అనుమతించడం లేదని గౌడ సంఘాల నాయకులు తెలిపారు. దీంతో కల్లు గీసే అవకాశం కోల్పోయి కుటుంబాల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు నీళ్ల సురేష్ గౌడ్ మాట్లాడుతూ "మా తండ్రులు, తాతల కాలం నుంచి ఇదే వృత్తిని నమ్ముకొని కుటుంబాలను పోషిస్తున్నాం. తాటి చెట్లే మా జీవనాధారం. కొంగర కలాన్, పరిసర ప్రాంతాల్లో దాదాపు మూడు వేల గౌడ కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. చెట్లను నరికివేయడం వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది" అని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, "గ్రామంలో గౌడ సంఘం ఉండి కూడా కనీసం ఒక్కసారి కూడా మాకు సమాచారం ఇవ్వలేదు. తాటి చెట్ల తొలగింపుపై మా అభిప్రాయం అడగలేదు. అప్పటి ఎక్సైజ్ సీఐ ఎలాంటి నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారో అర్థం కావడం లేదు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.
తాటి చెట్లు గీత కార్మికుల జీవనాధారమని, వెంచర్ అభివృద్ధి పేరుతో సంప్రదాయ వృత్తులను నిర్వీర్యం చేయడం సమంజసం కాదని సంఘం నాయకులు పేర్కొన్నారు. నరికివేసిన తాటి చెట్లపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి, గీత కార్మికుల హక్కులను కాపాడడంతో పాటు మిగిలిన తాటి చెట్లను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నీళ్ల ధనరాజ్ గౌడ్, ఉడుతల అరవింద్ గౌడ్ , కార్యదర్శి చింతకుల శ్రీనివాస్ గౌడ్ , నాయిని బాలరాజు గౌడ్ , ప్రేమ కుమార్ , ప్రశాంత్, రమేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గుండ్ల పవన్ కుమార్, సుమన్ గౌడ్ తగితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయండి

**-దరఖాస్తుల డిజిటల్ నమోదు ఆలస్యం చేయొద్దు: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**-బోయిన్పల్లి, ఫతేనగర్ కేంద్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పరిశీలన**

**-ప్రతి దరఖాస్తును వెంటనే డిజిటల్ విధానంలో నమోదు చేయాలని ఆదేశం**

**-అర్హులైన ప్రతి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపు**

**-ప్రభుత్వం నిర్దేశించిన గడువులో సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచన**

కుత్బుల్లాపూర్, జూలై 16 (విజన్ ఆంధ్ర): ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల పరిశీలన, డిజిటల్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం బోయిన్పల్లి, ఫతేనగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటల్ విధానంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఓటర్లకు ఫారాల పూరణలో అవసరమైన మార్గదర్శకత్వం అందించడం బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వోలు) ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఫారాలను ఎలా పూరించాలి, ఏయే ధ్రువపత్రాలు జత చేయాలి, ఏ వివరాలు నమోదు చేయాలనే అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించి, ప్రతి దరఖాస్తు నిబంధనలకు అనుగుణంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పూరణ సమయంలో ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా బూత్ స్థాయి అధికారులు చొరవతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేందుకు ప్రతి దరఖాస్తు సకాలంలో పరిశీలించి నమోదు చేయడం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.

# పదేళ్లు అధికారంలో ఉండి జిల్లాకు ఏం చేశావు

**- కేసీఆర్ కు దత్తపుత్రుడిగా కమిషన్ లు దండుకున్న చరిత్ర నీది.**

**- కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దొంగ దీక్షలు.**

**- వేముల ప్రశాంత్ రెడ్డి పై మండిపడ్డ డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి.**

నిజామాబాద్ జులై16:( విజన్ ఆంధ్ర ): కేసీఆర్ దత్తపుత్రుడిగా, పదేళ్ల అధికారంలో ఉండి జిల్లాకు ఒరగబెట్టింది ఏమీ లేదని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికే దొంగ దీక్షలు చేపడుతున్నారని ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ను చూసి ఓర్వలేకనే ప్రశాంత్ రెడ్డి అవాకులు చవాకులు పేలుస్తున్నారని నగేష్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలలో కేసీఆర్ దత్తపుత్రుడిగా ప్రశాంత్ రెడ్డికి వాటా ఉందని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల



కుప్పగా మార్చిన మీ పార్టీని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని ఆయన అన్నారు. పదేళ్లు మీ పార్టీ అధికారంలో ఉండి జిల్లాను ఎందుకు అభివృద్ధి చేయలేదని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శించారు. కోట్లాది రూపాయలతో జరుగుతున్న భీంగల్ అభివృద్ధి మీకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉండి కూడా భీంగల్ అభివృద్ధి నీ ఎందుకు విస్మరించారని ఆయన ప్రశ్నించారు. డాక్టర్ల సలహా మేరకే నిరాహార దీక్ష చేపట్టారని, ప్రజలను మభ్యపెట్టడానికి ప్రశాంత్ రెడ్డి చేస్తున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. సుదర్శన్ రెడ్డి గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిధులు కేటాయిస్తే, టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పూర్తి వివక్షతకు గురి చేశారని ఆరోపించారు. కమిషన్లు దండుకునే దానిపై ఉన్న శ్రద్ధ ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూర్చే పనులు చేయలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గాల విభజన లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 120 స్థానాలు సాధించడం ఖాయమన్నారు. భారతీయ జనతా పార్టీతో బీఆర్ఎస్ కు లోపాయికార ఒప్పందం ఉందని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భక్తవత్సలశీ, రత్నాకర్ గౌడ్, జావిద్ అక్రమ్, విపుల్ గౌడ్, రాజు, నరేందర్ గౌడ్, గోపి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో దారుణం

## కర్రతో దాడి చేసి కూలీ కార్మికుడి హత్య!

కొంపల్లి, జూలై 16 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కొంపల్లి పరిధిలో గురువారం ఉదయం దారుణ ఘటన వెలుగుచూసింది. శ్రీ కన్వెన్షన్ ఎదుట నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి సమీపంలో ఓ వ్యక్తి రక్తపు గాయాలతో మృతిచెందినట్లు డయల్--100కు సమాచారం అందింది. వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా, మృతుడి తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడు బేరి నరసింహులు (35)గా గుర్తించారు. ఇతని తండ్రి పేరు ఎర్రయ్య. స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం ప్రాంతం. కొంతకాలంగా కొంపల్లి పరిసర ప్రాంతంలో నివసిస్తూ రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కిందనే రాత్రివేళలు నిద్రించేవాడని స్థానికులు తెలిపారు. ప్రాథమిక సమాచారం మేరకు, బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో నరసింహులు మరో వ్యక్తితో మద్యం మత్తులో గొడవపడినట్లు తెలిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి కర్రతో దాడి చేయడంతో నరసింహులు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోస్టుమార్టం నివేదికతో పాటు దర్యాప్తులో లభించే ఆధారాల మేరకు పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కిష్టయ్యకు ఘన సన్మానం

ముధోల్, జూలై 16,విజన్ ఆంధ్ర. ముధోల్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ ముధోల్ మండల అధ్యక్షుడు కిష్టయ్యకు మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిష్టయ్య మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి మండలాధ్యక్షుల పదవి ఇచ్చినందుకు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి , మాజీ శాసనసభ్యులు శ్రీజీ విట్టల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ పోతన యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ బషీర్, మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి, ముధోల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ షబానా ఇజాజ్ ఉద్దీన్, మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపిటిసి సయ్యద్ ఖలీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం




ఈ ఘటనతో తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ స్కూళ్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేసింది. స్కూల్ ప్రవేశ, నిష్క్రమణ సమయాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై నిఘా ఉంచాలని అధికారులు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలిస్తూ అనుమానితుల కదలికలపై దృష్టి సారిస్తున్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

స్కూల్ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలి...

స్కూల్ యాజమాన్యాలు ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.స్కూల్ ఆవరణలో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించాలి. తరగతి గదుల్లో పిల్లలకు అపరిచితుల గురించి, వారి నుంచి ఎలాంటి వస్తువులు తీసుకోవద్దో, ఎవరైనా బలవంతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే వెంటనే టీచర్లకు చెప్పాలని అవగాహన కల్పించాలి. స్కూల్ వదిలే సమయంలో పిల్లలు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరే వరకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు పిల్లలను స్వయంగా స్కూల్ కు తీసుకెళ్లి తీసుకురావాలి. పిల్లలకు తమ ఫోన్ నంబర్, ఇంటి చిరునామా తప్పనిసరిగా గుర్తుండేలా చేయాలి. అపరిచితులు ఎవరైనా ఏమైనా ఇస్తామన్నా, ఎక్కడికైనా తీసుకెళ్తామన్నా వెంటనే నిరాకరించి పెద్దలకు చెప్పాలని పిల్లలకు పదేపదే చెప్పాలి. స్కూల్ కు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా స్నేహితులతో కలిసి రావాలని, నిర్మానుష్య ప్రాంతాలను తప్పించాలని సూచించాలి.

పోలీసులు, టీచర్లు, తల్లిదండ్రులు ముగ్గురూ సమన్వయంతో వ్యవహరిస్తేనే పిల్లల భద్రతకు భరోసా ఉంటుందని అధికారులు అంటున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని అన్ని స్కూళ్లు ఈ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. ప్రజలు కూడా ఈ సమాచారాన్ని అందరికీ చేరవేసి మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# యూపీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం తరఫున ఫ్రీ కోచింగ్!

## బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 16 : యూపీఎస్సీ సివిల్స్ సర్వీసెస్, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న తెలంగాణ యువత కోసం ప్రత్యేకంగా ఫ్రీ కోచింగ్ సౌకర్యాన్ని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్నామని,దీనికి సంబంధించిన అప్లికేషన్ లను ఆన్లైన్ ద్వారా 17వ జూలై నుంచి 7 ఆగష్టు వరకు స్వీకరిస్తామని, స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పది నెలల పాటు ఉచిత కోచింగ్ సదుపాయాన్ని కలిగిస్తున్నా మని బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో సివిల్ సర్వీసెస్ కు సన్నద్ధమవుతున్న యువతలో బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఎంపికైన వారికి నెలకు 5వేల రూపాయలను,పుస్తకాల కోసం ఏకమొత్తంగా 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, నిపుణులైన అధ్యాపక బృందంతో పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల సబ్జెక్టులపై సంపూర్ణ అవగాహన కలిగించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.కనుక తెలంగాణ యువత బీసీ స్టడీ సర్కిల్ వెబ్సైటు tgbcstudycircle.cgg.gov.in సంప్రదించడం ద్వారా ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ కలలను సాకారం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బోనాలు పండుగ ప్రారంభోత్సవ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో తెలంగాణ బోనాలు– చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన" ను భారీ ఎత్తున ప్రారంభించిన మంత్రి వర్యులు ఇందులో ఏర్పాటు చేసిన బిసి స్టడీ సర్కిల్ స్టాల్ ను సందర్శించి వారు ప్రచురించిన "వార్షిక" పుస్తకాలను ప్రముఖులకు అందించారు. అలాగే బిసి స్టడీ సర్కిల్ కార్యకలాపాలు, ప్రవేశ సమాచారానికి సంబంధించిన ప్రత్యేక బ్రోచర్ ను విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి యువత ఈ దిశగా అకుంఠిత దీక్షతో, పట్టుదలతో సన్నద్ధం కావాలని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం యువత కోసం వరుస ఉద్యోగ నోటిఫికేషన్ లతో ముందుకు వస్తుందని

ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి బాలమాయాదేవి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, ఇతరులు పాల్గొన్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలి.....

## సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి



హైదరాబాద్ ) తెలంగాణ రాష్ట్రంలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుల తప్పుడు విధానాల కారణంగా పన్నెండు సంవత్సరాల క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా), ముత్యంపేట(జగిత్యాల జిల్లా), ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసివేసిన కారణంగా చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీలపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించేందుకు జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని నియమించిందనీ, ఈమేరకు కమిటీ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను సందర్శించగా చెరుకు రైతులు, కార్మికుల నుంచి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిందనీ పేర్కొన్నారు. ఈమేరకు షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు గత పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు బడ్జెట్ లో రూ.173 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంతో చెరుకు రైతుల్లో ఆనందోత్సాహాలను కలిగించిందన్నారు. షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు కావడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని ఇచ్చిన వాగ్దానం మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జాప్యం చేయకుండా సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆషాఢ మాసం షురూ..



## గోల్కొండ నుంచి మొదలైన బోనాల జాతర

- మంత్రుల పట్టు వస్త్రాల సమర్పణ..
- ఉజ్జయిని, లాల్ దర్వాజలో భక్తి కోలాహలం..
- ఆషాఢ చివరి ఆదివారం బంగారు బోనం ప్రత్యేకత..

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 17 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన ఆషాఢ మాస బోనాల పండుగ ఘనంగా ప్రారంభమైంది. చారిత్రాత్మక గోల్కొండ భద్రకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణతో రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు సాగే బోనాల జాతరకు తెరలేచింది. ఆషాఢ మాసం తొలి ఆదివారం గోల్కొండ కోటలోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. వేలాది మంది భక్తులు గోల్కొండకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉజ్జయిని మహంకాళి – భక్తుల రద్దీ

గోల్కొండ తర్వాత ఆషాఢ మాసంలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం. ఇక్కడ జరిగే బోనాలు దేశవ్యాప్తంగా పేరుగాంచాయి. ఆషాఢ మాసం రెండో ఆదివారం ఉజ్జయిని మహంకాళి ఆలయంలో లక్షలాది మంది భక్తులు బోనాలు సమర్పిస్తారు. ఆ రోజు ఉదయం నుంచే మహిళలు తలపై బోనం కుండలతో క్యూలైన్లలో నిలబడతారు. డోలు, తప్పెట్ల చప్పుళ్ల మధ్య శివసత్తులు భవిష్యవాణి చెబుతారు. పోతురాజులు భక్తులకు రక్షణగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఉజ్జయిని మహంకాళిని దర్శించుకుంటారు. ప్రభుత్వం ఈ రోజును అధికారికంగా సెలవు దినంగా ప్రకటిస్తుంది.

లాల్ దర్వాజా సింహవాహిని – చరిత్రకు ప్రతీక

ఆషాఢ మాసం మూడో ఆదివారం పాతబస్తీలోని లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. 200 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ ఆలయంలో బోనాల ఉత్సవాలు చూసేందుకు లక్షల మంది తరలివస్తారు. లాల్ దర్వాజా బోనాల ప్రత్యేకత ఏంటంటే ఇక్కడి ఊరేగింపు. అమ్మవారి ఉత్సవ మూర్తిని రంగురంగుల పూలతో అలంకరించిన రథంపై ఊరేగిస్తారు. వేలాది మంది మహిళలు ఫలారం బండ్లు, తోట్టెలతో ఊరేగింపులో పాల్గొంటారు. రాత్రంతా భక్తి పాటలు, డ్యాన్సులతో వాతావరణం భక్తి ఉత్సాహంతో నిండిపోతుంది. ఈ జాతరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి భారీ ఏర్పాట్లు చేస్తుంది.

బంగారు బోనం – ఆషాఢ చివరి వారం..

బోనాల జాతరకు ముగింపుగా ఆషాఢ మాసం చివరి ఆదివారం "బంగారు బోనం" కార్యక్రమం జరుగుతుంది. దీన్నే "రంగం" అని కూడా అంటారు. ఈ రోజు అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పిస్తారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం గానీ, మంత్రులు గానీ బంగారు బోనాన్ని అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీ. బంగారు బోనం అంటే బంగారు రంగులో ఉన్న కుండలో అన్నం, పసుపు, కుంకుమతో అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా పెడతారు.



ఈ రోజు శివసత్తులు రంగంలోకి వచ్చి భవిష్యత్తులో రాష్ట్రానికి జరగబోయే మంచి, చెడు విషయాల గురించి సూచనలు ఇస్తారని భక్తుల నమ్మకం. బంగారు బోనంతోనే బోనాల జాతరకు అధికారికంగా ముగింపు పలుకుతారు.

భక్తి ఉత్సాహంతో రాష్ట్రమంతా

బోనాల నెల రోజుల పాటు తెలంగాణలోని ప్రతి గల్లీ, ప్రతి బస్తీలో అమ్మవారి జాతరలు జరుగుతాయి. శివసత్తుల ఆటలు, పోతురాజుల డ్యాన్సులు, డోలు చప్పుళ్లు, ఫలారం బండ్ల ఊరేగింపులతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తోంది. తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు, ప్రత్యేక బస్సుల ఏర్పాటు చేసింది. పోలీసులు కూడా భద్రతా చర్యలు చేపట్టారు.

"బోనాలు తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతికి ప్రతీక. ప్రభుత్వం తరుపున అన్ని ఆలయాల్లో అద్భుతమైన ఏర్పాట్లు చేస్తున్నాం" అని మంత్రి కొండా సురేఖ అన్నారు.

ఆషాఢ మాసం ముగిసే వరకు రాష్ట్రమంతా అమ్మవారి నామస్మరణతో మారుమోగనుంది.

# తెలంగాణ రాష్ట్రనికి కాబోయే తొలి మహిళా ముఖ్యమంత్రి కల్వకుంట్ల కవితక్క

– ప్రభుత్వాలు మారినా... కొల్లాపూర్ ప్రజల తలరాతలు మారలేదు!

దశాబ్దాలు గడిచినా అభివృద్ధి శూన్యం... అధికార బలం తప్ప ప్రజలకు కనిపించింది ఏమిటి?

రాష్ట్ర ప్రజలు నవతరానికి అభివృద్ధి బాటలు వేస్తున్నారు

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకురాలు పగడాల శ్రావణి ముదిరాజ్!

కొల్లాపూర్ జూలై 16 : (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రానికి కాబోయే తొలి మహిళా ముఖ్యమంత్రి కల్వకుంట్ల కవితక్క అని, కవితక్క నేతృత్వంలోని పగిడాల శ్రావణి ముదిరాజ్ గురువారం కొల్లాపూర్ లో నిర్వహించిన ప్రజాసంభాషణలో ప్రాంత అభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ హామీ ఇచ్చారు. "ప్రభుత్వ బలం చూపించడం కాదు,ప్రజల జీవితాల్లో కొత్త మార్పు తీసుకురావడం మా లక్ష్యం," అని ఆమె ప్రకటించారు.కొల్లాపూర్ ప్రజలంతా దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తాగునీటి సమస్య, సాగునీటి కొరత, పంటలకు కనీస మద్దతు ధర లేకపోవడం , నాణ్యమైన విత్తనాల, ఎరువుల సరఫరాలోపం, విద్యుత్ నిరవధి నిలవకపోవడం వంటి ముఖ్య సమస్యలను ప్రెస్ మీట్ ద్వారా ఆమె మాట్లాడారు. అలాగే రోడ్లు, డ్రైనేజ్, లోపాలు, ప్రభుత్వ పాఠశాలలలో పాఠ్యోపకరణాల , ఆసుపత్రులలో వైద్య సదుపాయాల కొరత కూడా చోటుచేసుకున్న ప్రధాన ఫిర్యాదులుగా నిలిచాయి అని ఆమె అన్నారు.కవితా–శ్రావణి బృందం ప్రకటించిన ప్రాధాన్య కార్యాచరణలు:

తక్షణ చర్యగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది, మందులు, ఆధునిక పరికరాలను పెంచడం.

ప్రభుత్వ పాఠశాలలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నవీకరణ , నాణ్యమైన బోధన



విధానాలు ప్రవేశపెట్టడం. సాగునీటి ప్రాజెక్టులు, మంచి విత్తనాల సరఫరా, ఎరువుల అందుబాటుని పెంపు మరియు కనీస మద్దతు ధరల అ వ ం ల ం . ( గ్రా వ ం రహదారులు, డ్రేనేజీ, వీధి దీపాల ఏర్పాటు , నీటి సరఫరా పనులు ప్రాధాన్యత ఇవ్వడం.యువతకు స్థానిక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, స్టార్ట్–అప్ మద్దతు; మహిళల స్వయం ఉపాధి కోసం స్వయం సహాయక సమూహాల శక్తివృద్ధి.వృద్ధులు, దివ్యాంగులు, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల పారదర్శక డెలివరీకు చర్యలు.

స్థానికులు హామీలపై ఆశతో పాటు సంకేతరూప శాఖలపై వేయించిన నమ్మకానికి ఆధారాలను కోరుతున్నారు. "మళ్ళీ మాటలు వచ్చి పోతాయా, లేక నిజమైన పనులు మొదలవుతాయా?" అని ఒక రైతు ప్రశ్న నెట్టింది. స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పష్టమైన కాలరేఖతో కార్యక్రమాల అమలు నివేదికలు ఇవ్వాలని డిమాండ్ డిమాండ్ చేశారు.కవితా–శ్రావణి బృందం కొల్లాపూర్ పర్యటనలు ప్రారంభించి ప్రాథమిక అవసరాల గుర్తింపు, ప్రాజెక్ట్ షెడ్యూల్ సిద్ధం చేసే పనులు త్వరగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణి ముదిరాజ్ బృందం పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

కొత్తకోట జులై 16 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: మండల పరిధిలోని వడ్డేవాట గ్రామానికి చెందిన ఊదరి బుచ్చమ్మ గురువారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వనపర్తి జిల్లా మునగారి కృష్ణ మృతురాలి పార్థివృహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి. అంత్యక్రియల కొరకు రూ. 5000 కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన వెంట గుంటుపల్లి బలరాం, బాలరాజు గౌడ్, ఉపసర్పంచ్ గిరిబాబు, ఊదరి వెంకటన్న, మండ్ల శివ, చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

## మాజీ సీడిసి చైర్మన్ ని పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మాజీ వైస్ ఎంపిపి గుంత మల్లేష్

కొత్తకోట జులై 16 (విజన్ ఆంధ్ర); కొత్తకోట మాజీ సీడిసి చైర్మన్ కోట్ల జగన్మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు.మదనాపురం మండల మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్,కొత్తకోట మండల మాజీ వైస్ ఎంపిపి గుంత మల్లేష్ గురువారం నాడు హైదరాబాద్ లోని జగన్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.అనంతరం చికిత్స వివరాలను అడిగి ధైర్యానిచ్చారు.వీరి వెంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోజ్ కుమార్,రిపోర్టర్ పల్లెపాగ విజయ్ తదితరులు ఉన్నారు

# భూ రికార్డుల ప్రక్షాళనకు సర్కారు సమరశంఖం.!

- మల్దకల్‌లో 'రీ-సర్వే' యజ్ఞం: ఏడు గ్రామాల్లో తొలి అడుగు
-భూ పత్రాలతో సిద్ధంగా ఉండండి..
- రైతాంగానికి తహసీల్దార్ ఝాన్సీరాణి పిలుపు

మల్దకల్, జూలై 16 ( విజన్ ఆంధ్ర )దశాబ్దాల నాటి భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, ప్రతి అంగుళానికి పక్కా రక్షణ కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే మహాయజ్ఞం మండలంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ బృహత్తర కార్యక్రమం దిగ్విజయంగా సాగాలంటే రైతాంగం సంపూర్ణ భాగస్వామ్యం వహించాలని మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీరాణి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని నేతివానిపల్లె గ్రామంలో భూముల రీ-సర్వేపై రైతులకు విస్తృత అవగాహన సదస్సును నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ప్రథమ దశ కింద మల్దకల్ మండలంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఏడు గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. సాంకేతిక రంగానికి సరికొత్త హంగులు జోడించి, క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

అంగుళం పొల్లుపోకుండా పక్కా కొలతలు!

గ్రామకంఠాలు, రైతుల పట్టా భూములు, ప్రభుత్వ యంత్రాంగం అధీనంలో ఉన్న స్థలాలు, రహదారులు, సరిహద్దులను సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో క్షేత్రస్థాయిలో అంగుళం పొల్లుపోకుండా పరిశీలిస్తామని తహసీల్దార్ తెలిపారు. సర్వే అనంతరం పక్కా ఆధారాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. ఈ చారిత్రాత్మక రీ-సర్వేతో దశాబ్దాల కాలంగా గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు తగాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తద్వారా యజమానులకు తమ భూములపై తిరుగులేని హక్కులు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ భూ పత్రాలతో సిద్ధంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

21వ తేదీ వరకు ఊరూరా సదస్సులు

ఈ అవగాహన సదస్సుల పరంపర నేటి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో ముమ్మరంగా సాగనుంది. ఎద్దులగూడెం, ఉల్లిగపల్లి, శేషంపల్లి తదితర గ్రామాల్లోనూ వరుసగా సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ?ఈ సదస్సులో మండల సర్వేయర్ బీచుపల్లి, సీనియర్ అసిస్టెంట్ కరీం, జీపీఓ, సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, గ్రామానికి చెందిన రైతు లోకం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణలో అందరికి సమ న్యాయం చేయాలి

పెబ్బేరు జులై16 ( విజన్ఆంధ్ర ): రోడ్డు విస్తరణలో తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని అందరికి సమ న్యా ఒకే యం చేయాలని వనపర్తి రోడ్డులో ఇండ్లు కోల్పోయిన బాధితులు స్థానిక మునిసిపల్ కమిషన్ కు వినతిపత్రం అందజేశారు. పెబ్బేరు నుండి వనపర్తి రోడ్డు విస్తరణ లో జరుగుతున్న ఆక్రమనాలను తప్పుపడుతూ , రోడ్డు విస్తరణ మునిసిపల్ తీర్మానానికి అనుకూలంగా చేపట్టవలసిందిగా కోరుతూ , బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని ఒక్కొక్కరికి ఒక్క న్యాయం కాకుండా అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని లేనిచో బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మున్సిపల్ కమిషనర్ కి భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ తరపున వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కావాలి క్రాంతికుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ సురవరం రంగస్వామి గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చింతల రామకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ జిల్లా బీజేవైఎం జనరల్ సెక్రెటరీ చింతకాయల శివ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులు పాల్గొనడం జరిగింది.

# ఓటరు నమోదు ప్రక్రియ ను పరిశీలించిన నేతలు



పెబ్బేరు జులై 16 ( విజన్ ఆంధ్ర ) : మండలం లోని గుమ్మడం గ్రామంలో ఎస్ ఐ ర్ ఓటరు నమోదు ఏ విధంగా జరుగుతుందనే విషయంపై గురువారం ఆయా పార్టీల నేతలు పరిశీలించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ గుమ్మడం గ్రామ సర్పంచ్ పుట్ట నగేష్ ఓటర్ నమోదు ప్రక్రియ ను పరిశీలించారు. ఓటర్ల ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారతీయ పౌరుడైన ప్రతి ఒక్కరికి ఒకే చోట ఓటు ఉండాలని ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకోవాలని చాలా హర్షించదగ్గ విషయమని పారదర్శకంగా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యంలో పరిపాలన చేయడం అనేది గొప్ప విషయం అని ఇంత చక్కటి ప్రజాస్వామ్య దేశం మరి ఏది ఉండదని కావున ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఫాన్స్ ను త్వరితగతిన అందజేయాలని దీనికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ జీపీఓ హర్షవర్ధన్ రెడ్డి గారు బి ఎల్ ఓ రాణి బిఎల్ఎ 2 బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు నారాయణ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మొగిలి రఘు కృష్ణయ్య పాల్గొన్నారు

# సిల్క్ సొసైటీ నూతన అధ్యక్షుడు కోల్కర్ రహీంను అభినందించిన ఏఐసీసీ కార్యదర్శి డా.ఎస్.ఏ.సంపత్ కుమార్



రాజోలి జులై 16 (విజన్ ఆంధ్ర) : అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రాజోలి సిల్క్ సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కోల్కర్ రహీం ఏకగ్రీవంగా సిల్క్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా, ఆయన ఈరోజు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ నూతన అధ్యక్షుడు కోల్కర్ రహీంకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సిల్క్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ రైతులు, సభ్యుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజోలి సర్పంచ్ గంగిరెడ్డి, రాజోలి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దస్తగిరి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి, హసన్, మాలిక్ భాష, వంక మహేష్, గోపి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యు త్ అధికారుల నిర్లక్ష్యం

- రైతు పాలిట శాపం...

గోపాల్ పేట్ జులై 16( విజన్ ఆంధ్ర ): మండలంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రోజురోజుకు పెరిగిపోతుంది గోపాల్పేట మండలం శివారులో ఉన్న ఓ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ గత మూడు రోజుల నుండి చిన్న సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు గత మూడు రోజుల నుండి విద్యుత్ అధికారులు తిరిగి తిరిగి అలసిపోయిన రైతులు తామే పాస్ ఫార్మర్ మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ అధికారుల చూడ్డానికి అలసిపోయి ఆవె సొంతంగా మరమ్మత్తులు చేసుకుంటున్నట్లు రైతులు తెలిపారు ఇలా నిర్లక్ష్యం విహరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



# వైభవంగా శ్రీ కృష్ణుడీ పూజాలు

పెబ్బేరు జులై 16 ( విజన్ ఆంధ్ర ) ఆషాడ మాసం అంటే శ్రీ మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసమని ప్రసిద్ధి. ఆషాడ మాసం సందర్భంగా పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి సేవా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో గురువారం నిర్వహించిన శ్రీ కృష్ణ పూజా వైభవం కనుల పండువగా సాగింది. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య శెట్టి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా కోశాధికారి సంధ్య, రాష్ట్ర కార్యదర్శి కవిత, సభ్యులు హరిత, జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ, లత, గీత, లహరి, భార్గవి ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిర్వహించారు. శ్రీ కృష్ణుడి పూజా వైభవానికి పెద్ద ఎత్తున పట్టణ మహిళలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అద్భుతమైన ఆధ్యాత్మిక కార్యక్రమంగా రూపు తెచ్చారు. అర్చకులు కిట్టు స్వామి మహిళలతో శ్రీ కృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చన చేయించారు. అనంతరం స్టేజీపై ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణుడి తులాభారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన భగవద్గీత ప్రవచన కర్త కందికొండ లక్ష్మీ మహిళలతో గీతా పారాయణం చేయించారు. ఆ తర్వాత ఆమె భగవద్గీతలోని 12, 15వ అధ్యాయాలపై గీతా ప్రవచనం చేశారు. అనంతరం అర్చకులు శ్రీ కృష్ణుడి ఉత్సవ మూర్తికి మహా మంగళహారతితో నారజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు.

# ఉచిత ఫైర్ సేఫ్టీ కిట్లు పంపిణీ చేసిన అయిజ పట్టణ చేనేత సహకార సంఘం

అయిజ జులై 16 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మగ్గాలు ఉన్నటువంటి చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత ఫైర్ సేఫ్టీ కిట్ల పంపిణీతో పాటు ఉద్యం సర్టిఫికెట్, జెడ్ సర్టిఫికెట్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయిజ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. వీరన్న(డాన్),సొసైటీ మేనేజర్ సత్యనారాయణ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష.: ఎస్సై



తెలకపల్లి, జులై 16( విజన్ ఆంధ్ర) డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురు వ్యక్తులను నాగర్ కర్నూల్ జడ్జి రామ్ గోపాల్ ముందు హాజరు పరచగా ముగ్గురికి ఫైన్ వేయడం జరిగింది తెలకపల్లి మండలానికి చెందిన వడ్డెమాన్ శీనుకు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు.

## బెల్లంపల్లిలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి

**సింగరేణి డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్‌కు కొలిపాక శ్రీనివాస్ వినతి**

బెల్లంపల్లి, జూలై 16 విజన్ ఆంధ్ర బెల్లంపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు, రేవంత్ రెడ్డి సైన్యం సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెంలోని సింగరేణి డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్‌కు వినతిపత్రం అందజేశారు. ఒకప్పుడు సింగరేణి గనులతో కళకళలాడిన బెల్లంపల్లి ప్రస్తుతం ప్రాధాన్యం కోల్పోయిందని, జనరల్ మేనేజర్ కార్యాలయం తరలిపోవడంతో సంస్థలో బెల్లంపల్లి గుర్తింపు తగ్గిందని పేర్కొన్నారు. జాతీయ రహదారిపై నిర్మించిన మెడికల్ కాలేజీ భవనంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉపాధి, విద్యావకాశాలు లభిస్తాయని తెలిపారు. సింగరేణి కార్మికుల వారసులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌లో చేనేత వస్త్రాల విక్రయ కేంద్రాన్ని పునరుద్ధరించాలని, సింగరేణి ఆస్తుల ఆక్రమణలపై విజిలెన్స్, అవసరమైతే సీబీఐ లేదా సీఐడీ దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# హీటర్ వేడి.. బతుకు బూడిద !

## – విద్యుదాఘాతానికి 26 ఏళ్ల వివాహిత మంజుల భాయి బలి

మానవపాడు జులై 16 ( విజన్ ఆంధ్ర) : కాలం ఎంత కఠినమైనదో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. నిన్నటివరకు ఇంట్లో కలకలలాడిన ఆ నవ్వులు.. ఒక్క క్షణంలో మూగబోయాయి. వాటర్ హీటర్‌లో ఏర్పడిన కరెంట్ లీకేజీ ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఓ వివాహిత విద్యుత్ షాక్‌తో మృతి చెందడం స్థానికంగా పెను విషాదాన్ని నింపింది. ?పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మంజుల భాయి (26) బుధవారం రాత్రి 7 గంటల సమయంలో స్నానం చేయడానికి బాత్రూంలోకి వెళ్లింది. కాగా, బకెట్‌లో నీటిని వేడి చేసేందుకు ఉంచిన వాటర్ హీటర్ రాడ్ నుంచి ఒక్కసారిగా విద్యుత్ లీకైంది. ఈ ప్రమాదాన్ని ఊహించని మంజుల భాయి.. బకెట్‌లోని నీటిని తాకగానే తీవ్రమైన కరెంట్ షాక్‌కు గురైంది. విద్యుత్ ధాటికి విలవిలలాడుతూ అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఎంతసేపటికీ ఆమె బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన భర్త, కుటుంబ సభ్యులు బాత్రూం తలుపులు తెరిచి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉంది. హుటాహుటిన ఆమెను మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో కర్నూలు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూసింది. 26 ఏళ్లకే నూరేళ్లు నిండటంతో కుటుంబ సభ్యుల ఆక్రందనలు అరణ్యరోదనగా మారాయి

## అక్కన్నపేట మండలంలో 90 శాతానికి పైగా విజయవంతమైన SRI ఓటరు నమోదు కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు: హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ చైర్మన్ జంగంపల్లి ఐలయ్య

అక్కన్నపేట జూలై 16 విజన్ ఆంధ్ర : అక్కన్నపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన SRI ఓటరు నమోదు కార్యక్రమం 90 శాతానికి పైగా విజయవంతంగా పూర్తి కావడం పట్ల హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ చైర్మన్ జంగంపల్లి ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంకితభావంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లు, దీూాలు, దీూాలు, ఎన్నికల సిబ్బంది మరియు సహకరించిన ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరి సేవలు అభినందనీయమని అన్నారు.

రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని జంగంపల్లి ఐలయ్య పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనతో పాటు ఎన్నికల ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.

భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అక్కన్నపేట మండలం రాష్ట్రంలో ఆదర్శ మండలంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

# సాగునీటి కోసం కన్నీటి పోరాటం



## తాలిపేరు ప్రాజెక్టు పక్కనే ఎండిపోతున్న నారుమడులు

## వర్షాలు లేక కర్షకుల కన్నీరు....

చర్ల, జూలై 16 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పడితెలం గండి ప్రాంతంలో రైతన్నల కష్టం వర్ణనాతీతం, కళ్ళముందే నారుమడులు ఎండిపోతుంటే, ఆ ఆవేదనను మాటల్లో చెప్పడం సాధ్యం కాదు, వర్షాలు లేక ఆకాశం వైపు చూస్తున్న రైతులు, ఇప్పుడు తమ పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు

**ప్రాజెక్టు పక్కనే ఉన్నా అందని సాగునీరు**

ఈ ప్రాంతానికి అతి సమీపంలో తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ, స్థానిక రైతుల పంట పొలాలకు మాత్రం చుక్క నీరు అందడం లేదు, ప్రాజెక్టు ఉన్నా ప్రయోజనం లేక, నేటికీ వేల ఎకరాల పంట భూములు వర్షంపైనే ఆధారపడి సాగువుతున్నాయి, సరైన సమయంలో సాగునీరు అందక రైతులు తీవ్ర సందిగ్ధంలో పడుతున్నారు , ఇప్పుడు పంటలు వేయాలా? వద్దా? అని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు

**చెమటనే నీరుగా పోస్తూ నారుమడుల కోసం నిత్యం పోరాటం**

పడితెలం గండి ప్రాంతం లో ఉన్న ఎండిపోతున్న రెండు ఎకరాల భూమిలో సేద్యం చేస్తున్నారు గూడూరి మురళీ ప్రసాద్, మహాలక్ష్మి అనే రైతు దంపతులు, వీరి పరిస్థితి మరీ దయనీయంగా మారింది, సుమారు రెండు ఎకరాల భూమిలో వరి నాట్ల కోసం పెంచిన నారుమడి ఎండిపోతుండటంతో, వారు చేసేది లేక ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్నారు,

కొంత దూరంలో ఉన్న ఒక చిన్న గుంతలోని నీటిని బకెట్ల సహాయంతో మోస్తూ, ఆ నీటిని నారుమడులకు అందిస్తూ ఆ దంపతులు పడుతున్న శ్రమ చూస్తే కడుపు తరుక్కుపోతుంది,తమ రెక్కల కష్టాన్ని నారుమడులకు నీరుగా పోస్తూ, ఎండిపోతున్న ఆశలను చిగురింపజేయాలని వారు చేస్తున్న ప్రయత్నం కన్నీరు పెట్టిస్తోంది ...

**ఎల్ నినో ప్రభావం**

ఎల్ నినో ప్రభావం వవల్ల భూమి తనలోని తేమను కోల్పోతుంది. పంటలు పండించే భూమి ఎండుబారి, సాగుకు తగిన నీరు దొరకక ఇబ్బందులు మొదలవుతాయి. నదులు, చెరువులు ఎండిపోవడం వల్ల తాగునీటికి కూడా కొరత ఏర్పడుతుంది. ఇది కేవలం రైతులకే కాకుండా, అందరి ఆహార అవసరాలపై ప్రభావం చూపిస్తుంది

**ఆవేదనలో రైతులు**

వర్షాలు లేకపోవడం, ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల చేయకపోవడంతో ఈ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పంటలు పండక ఆర్థికంగా నష్టపోతామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, తాలిపేరు ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల చేసినప్పటికీ ఈ ప్రాంతానికి నీరు అందదని వాపోతున్నారు, పక్కనే ఉన్న చెరువు కూడా ఎండిపోవడంతో చేసేది లే లెక్క రైతులు నీళ్లు మోస్తూ నారు



తెలుపుతున్నారు,తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు, గత ఏడాది కంటే నారు ఈ సంవత్సరం చాలా తక్కువగా వేసామని, సకాలంలో వర్షాలు రాకపోవడంతో అనుమానం తో పంటలు వెయ్యాలా వద్దా అని రైతులు ఆవేదన వ్యక్తిని చేస్తున్నారు, పాలకుల నిర్లక్ష్యంతో పచ్చని పంట పొలాలు ఎడారిగా మారుతున్నాయని, ఈ పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వమే భరోసా కల్పించాలని వారు కోరుతున్నారు.

ళి17/07, 5:40?ఖఎరి మీఖ్రవంప్ర ూఆతీ: రైతు: గూడూరి మురళీ ప్రసాద్ , ఈ

ఏడాది వర్షాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ మధ్యకాలంలో కురిసిన అరకుల వర్షాలు నమ్ముకుని నారు పోసాము తీరా నారు వేసిన తర్వాత వర్షాలు రాకపోయేసరికి నారు ఎండిపోయే పరిస్థితి వచ్చింది, చేసేదిలేక పక్కనే ఉన్న బురద ఉన్న కొంత నీటినీ బకెట్లతో నీరు తెచ్చి నారు తెడుపుతున్నాం.. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి